## హేళన చేసిన వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి

న్యూఢిల్లీ,పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నప్పుడు గతంలో ప్రజాస్వామ్యాన్ని హేళన చేసే విధంగా పలువురు ఎంపీలు ప్రవర్తించారని.. వారు ఆత్మవిమర్శ చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆయన ఢిల్లీలో మాట్లాడుతూ.. సమావేశాలు ఫలప్రదంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కించపరిచే వారు, చివరి సెషన్‌లోనైనా ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రస్తుత 17వ లోక్‌సభకు ఇవే చివరి సమావేశాలు కానుండగా నూతన పార్లమెంటు భవనాన్ని ప్రారంభించాక తొలిసారిగా బ్జడెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదిలోనే లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బ్జడెట్‌ను ప్రవేశపెట్టనుంది. బుధవారం ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి 9వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :298 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 01-02-2024 | పేజీలు:4 వెల: 2.00

# వికసిత భారతావనిని నిర్మించే లక్ష్యం



న్యూఢిల్లీ,జనవరి31: వికసిత భారతావనిని నిర్మించే పనిలో గడిచిన పదేళ్లలో ఎన్నో మైలు రాళ్లు చేరుకున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా మన బలాలుగా మారాయని అన్నారు. తమ ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో చూస్తుందని.. దేశాభివృద్ధి కోసం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. నూతన పార్లమెంటు భవనంలో తనది తొలి ప్రసంగమని చెప్పారు. భారత సంస్కృతి సభ్యత ఎంతో చైతన్యవంతమైనదని గుర్తు చేశారు.పార్లమెంటు సమావేశాల ప్రారంభం సందర్భంగా ఆమె ఉభయసభలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా గత కొన్నేళ్లలో దేశం సాధించిన పలు విజయాలను రాష్ట్రపతి ప్రస్తావించారు. విజయాలకు సంబంధించి ప్రభుత్వం చూపిన చొరవను ఆమె ప్రశంసించారు. దేశంలో లక్షల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నారీశక్తి వందన్ అధినీయం బిల్లును ఆమోదించడంతో చట్ట సభల్లోవారి ప్రాతినిధ్యం 33 శాతం పెరుగుతుంది. ఆసియా క్రీడల్లో తొలిసారి 107 పతకాలు, పారా క్రీడల్లో 111 పతకాలను భారత్ సాధించింది. తొలిసారి నమో భారత్ రైలును ఆవిష్కరించాం. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఉన్న అన్ని ఆటంకాలు అధిగమించి.. ప్రపంచమే మెచ్చేలా రాములవారి ఆలయాన్ని నిర్మించడంతో ఎన్నో ఏళ్ల భారతీయుల కల సాకారమైంది. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ముందుకు వెళున్నాం. తెలంగాణలో సమ్మక్క – సారక్క గిరిజన వర్సిటీకి శంకుస్థాపన చేశాం. దేశంలో 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోంది. అందుకు తగినట్లు టెక్నాలజీలో మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, అంతరిక్ష రంగాల్లో కొత్త ఆవిష్కరణలు జరిగాయి. కొత్త క్రిమినల్ చట్టాలను ఆమోదించుకున్నాం. భగవాన్ బిర్సాముండా జన్మదిన్నాన్ని జన్ జాతీయ దివస్‌గా జరుపుకుంటున్నాం. చంద్రుడి దక్షిణ ధ్రువంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. సూర్యుడిపై ప్రయోగాల్లో భాగంగా ఆదిత్య ఎల్ – 1 మిషన్ విజయవంతం అయింది. జీ 20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించాం' అని ముర్ము తన ప్రసంగంలో ప్రస్తావించారు. 'దేశ అభివృద్ధి యువశక్తి, నారీ శక్తి, రైతులు, పేదలు అనే స్తంభాలపై ఆధారపడి ఉంది. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం. గ్రీన్ మొబిలిటీని ప్రోత్సహిస్తున్నాం. సౌర విద్యుదుత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. నా చిన్నప్పటి నుంచి గరీబీ హఠావో నినాదాలు వింటున్నా. ప్రస్తుతం దేశంలో పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాంకింగ్ వ్యవస్థలో భారత్ ఒకటిగా ఉంది. రూ.4 లక్షల కోట్లు వెచ్చించి దేశమంతటా తాగునీటి వసతి కల్పిస్తున్నాం. 10 కోట్లకుపైగా ఉజ్వల కనెక్షన్లు, కరోనా సమయంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందించాం. రూ.7 లక్షల ఆదాయం వరకు పన్ను లేకుండా చేశాం. సామాన్యులపై భారం పడకుండా ట్యాక్సుల్లో సంస్కరణలు తీసుకొచ్చాం. 2 కోట్లకుపైగా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. 4.10 కోట్ల మందికి ఇళ్లు నిర్మించి ఇచ్చాం. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 10 కోట్ల మంది రైతులకు పెట్టుబడి సాయమందిస్తున్నాం. కరోనా, యుద్ధాల ప్రభావం ధరల పెరుగుదలపై పడకుండా జాగ్రత్తపడ్డాం. రష్యా – ఉక్రెయిన్, ఇజ్రాయెల్ – పాలస్తీనా యుద్ధాల వేళ ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశాం. పదేళ్లలో ఆదివాసీ గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాం. ఆయా ప్రాంతాలకు శుద్ధ జలాలు అందిస్తున్నాం. ట్రాన్స్‌జెండర్లకు సమాజంలో గౌరవస్థానం కల్పించాం' అని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. చైనాలోని హాంగ్‌జౌలో గతేడాది జరిగిన ఆసియా క్రీడల్లో భారత ఆటగాళ్లు సాధించిన విజయాలను ద్రౌపది ముర్ము గుర్తుచేశారు. 2018లో ఇండోనేషియాలోని జకార్తా, పాలెంబాంగ్‌లలో గెలిచిన 70 కంటే ఎక్కువగా భారత్ 107 పతకాలు సాధించిందని ఆమె ప్రశంసించారు. భారత ప్లేయర్లు సునాయాసంగా 100కి పైగా పతకాలను సాధించి చరిత్ర సృష్టించారని కొనియాడారు. 2018 ఆసియా క్రీడల్లో 8వ స్థానంలో నిలిచిన భారత్ గతేడాది క్రీడల్లో నాలుగవ స్థానంలో నిలిందని గుర్తుచేశారు. పతకాల పట్టికలో చైనా, జపాన్, దక్షిణ కొరియా తర్వాతి స్థానంలో ఇండియా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. గతేడాది భారత్ విజయాలతో నిండిందని, అనేక విజయాలు ఉన్నాయని ఆమె ప్రస్తావించారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిందని ప్రస్తావించారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొట్టమొదటి దేశంగా నిలిచిందన్నారు. జీ20 సమ్మిట్‌ను భారత్ విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు. ఆసియా గేమ్స్‌లో 100కు పైగా పతకాలు, అటల్ టన్నెల్ ప్రారంభంతో పాటు పలు విజయాలను ఆమె పేర్కొన్నారు.

# మైనార్టీల గురించి గుండెలు బాదుకునే కేటీఆర్.. దీనికేమంటావ్?

హైదరాబాద్, తెలంగాణలో రేవంత్ సర్కారు ఏర్పాటైన వారం రోజుల నుంచే అదే పనిగా విమర్శలు చేయడం.. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలోనూ రంధ్రాన్వేషణ చేయడం.. విమర్శల మీద విమర్శలు చేయడం కాదు.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఎందుకు పరిష్కరించరంటూ అదే పనిగా ప్రశ్నిస్తూ.. తన తీరుతో ప్రజలకు సైతం ఇరిటేట్ చేస్తున్న మాజీ మంత్రి.. బీఆర్ఎస్ ముఖ్యనేతల్లో ఒకరైన కేటీఆర్ తాజా పరిణామాలకు సమాధానం చెప్పాల్సిందేనని అంటున్నారు. మొన్నటికి మొన్న రేవంత్ మంత్రివర్గంలో మైనారిటీలకు ఎలాంటి పదవులు ఇవ్వలేదని.. మైనార్టీలంటే మంట అంటూ నిందారోపణలు చేయడం తెలిసిందే. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 64 మంది ఎమ్మెల్యేల్లో ఒకరు కూడా మైనారిటీ లేరు. ఏదోలా మైనార్టీ నుంచి ఒకరిని కేబినెట్‌కు ఎంపిక చేయాలని రేవంత్ సర్కారు అనుకుంటోంది. అందుకు తగ్గ ప్రణాళికను సిద్ధం చేసుకుంది. సీనియర్ పార్టీకి చెందిన షబ్బీర్ అలీని ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేటీఆర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. బ్బీర్‌కు మంత్రి పదవి ఇవ్వకుండా సీఎం రేవంత్ మైనార్టీలను అణగదొక్కుతున్నారంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై వ్యతిరేకత వ్యక్తమైంది. ఒకవైపు మైనారిటీ ఎమ్మెల్యేలు ఎవరూ గెలవకుండానే వారికి మంత్రి పదవి ఇవ్వలేదని ఎలా అంటారన్న ప్రశ్నతో పాటు..కేసీఆర్ తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వేళ.. మహిళా మంత్రి అన్నదే లేకుండా ప్రభుత్వాన్ని నడిపిన వైనాన్ని గుర్తు చేశారు. తాజాగా గవర్నర్ కోటాలో అమీర్ అలీఖాన్‌ను ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.




ఈ రోజు (బుధవారం, జనవరి 31)న ప్రమాణస్వీకారం జరగాల్సిన దానిని ఆగిపోయేలా హైకోర్టును ఆశ్రయించి.. ఈ రోజు (బుధవారం, జనవరి 31) తమకు ఎమ్మెల్సీలు కాలేకపోయినట్లుగా హామీ ఇచ్చారు. వారు చేసింది సరైందా? కాదా? అన్నది పెడితే.. ఒక మైనార్టీ నేతకు ఎమ్మెల్సీ పదవి వచ్చే పక్కన తమ పార్టీ అడ్డుకుందన్న విమర్శపై మాత్రం కేటీఆర్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. మైనార్టీ నేతలకు పదవులు ఇవ్వటం లేదని రేవంత్ సర్కారుపై ఆడిపోసుకునే కేటీఆర్.. ఇప్పుడు పదవి ఇచ్చిన వేళ అడ్డుకున్న తమ పార్టీ నేతను ఎందుకు నియంత్రించలేదు? అన్నది ప్రశ్న. మైనార్టీ ప్రయోజనాలను దెబ్బ తీసేలా కేటీఆర్ అండ్ కో వ్యవహరించలేదా? అన్న సందేహానికి ఆయన సమాధానం ఇవ్వాల్సిందేనన్న మాట వినిపిస్తోంది.

# షర్మిళ పాలిటిక్స్... టీడీపీ-జనసేన సహకారంతో సౌభాగ్యమ్మ?

అమరావతి,ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న ఏపీ పీసీసీ చీఫ్ హోదాలో వైఎస్ షర్మిల సరికొత్త రాజకీయానికి తెరలేపారని తెలుస్తుంది. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంగతి దేవుడెరుగు.. వైసీపీకి తనవల్ల అయినంత మేర డ్యామేజ్ చేయాలని భావిస్తున్నట్లు చర్చ రాజకీయవర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఈ అవసరాలనే ప్రధానంగా కడప కేంద్రంగా వైసీపీకి షాక్ అందించిన ఆమె తాపత్రయపడుతున్నట్లు సమాచారం! అవును... ఏపీలో ఇప్పుడు రాజకీయాల్లో వైఎస్ ఫ్యామిలీ మెంబర్స్ మధ్య జరుగుతున్న పాలిటిక్స్ హాట్ టాపిక్ గా మారుతున్నాయి. వైఎస్ జగన్ ను దెబ్బకొట్టడమే లక్ష్యంగా వైఎస్ షర్మిళ పావులు కదుపుతున్నారు. ఏది ఏమైనా... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బలంతోనో.. జగన్ రాజకీయ ప్రత్యర్థుల సహాయ సహకారాలతోనో.. ఎలాగైనా అధికార వైసీపీకి అధికారం దూరం చేయడంలో తన పాత్ర పోషించాలని షర్మిళ భావిస్తున్నారని అంటున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో ఆమె జాయిన్ అయినప్పుడే ఈ విషయంపై కొందరు ఏపీకి క్లారిటీ వచ్చినప్పటికీ...సీసీ చీఫ్ అయిన తర్వాత ఇప్పుడు ఏ స్థాయిలో ఉండకపోవచ్చని భావించి ఉండొచ్చు. అయితే... "అంతకు మించి" అన్నట్లుగా షర్మిళ ముందుకు కదులుతున్నారు. ఈ మేరకు ఇప్పుడు కడప జిల్లాలో వైఎస్ జగన్ కు చెక్ పెట్టాలని షర్మిళ కోరుకుంటున్నారని.. సౌభాగ్యమ్మను రంగంలోకి దింపినట్లు తెలుస్తుంది. ఈ కారణంగా వైఎస్ వివేకానంద రెడ్డి మరణాంతరం జరిగిన పరిణామాలతో వైఎస్ అవినాష్ రెడ్డిపైనా బలమైన ఆరోపణలు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ రాజకీయంగా... సౌభాగ్యమ్మను అవినాష్ పైకి పోటీకి దింపాలని, ఫలితంగా జగన్ కు షాకివ్వడానికి తనవంతుగా తాను చేయాలని షర్మిళ భావించారని అంటున్నారు. ఇందులో భాగంగా.. వచ్చే ఎన్నికల్లో కడప ఎంపీ




స్థానం నుంచి సౌభాగ్యమ్మను పోటీలోకి దించబోతున్నారని అంటున్నారు. ఈ విషయం తాజాగా కడపలో జరిగిన భేటీలో వైఎస్ షర్మిళ, వైఎస్ వివేకా కుమార్తె సునీత సుమారు రెండు గంటల పాటు చర్చించి మరీ ఒక నిర్ణయానికి వచ్చారని.. ముందుగా పులివెందుల అసెంబ్లీ నుంచి బరిలోకి దించడాన్ని విరమించుకున్నారని చెప్పారు. దీంతో... కడప ఎంపీ స్థానం అయితే బాగుంటుందని.. సెంటిమెంట్ ఎక్కువగా వర్కవుట్ అయ్యే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ సమయంలో... అవసరం అయితే సౌభాగ్యమ్మను ఎట్టిపరిస్థితుల్లోనూ కడప ఎంపీగా గెలిపించుకునేందుకు టీడీపీ – జనసేన కూటమి సాయాన్ని కూడా కోరి మరీ బరిలోకి దిగాలని మరీ షర్మిళ భావిస్తున్నారని అంటున్నారు. మరి ఈ "ఉమ్మడి" పొలిటికల్ స్కెచ్ ఏమేరకు వర్కవుట్ అవుతుంది.. ఎలాంటి పరిణామాలకు తెరతీస్తుంది అనేది వేచి చూడాలి!

# దేశ రాజకీయాలకు అద్దం పట్టిన బిహార్ పరిణామాలు



న్యూఢిల్లీ,జనవరి31: బిహార్‌లో జరుగుతున్నపరిణామాలను గమనిస్తే.. దేశ రాజకీయాలకు అద్దం పడుతోంది. దేశంలో మెజారిటీ పార్టీలకు నైతికత, సైద్ధాంతికత నిబద్ధత కానీ లేకుండా పోయాయి. జనతాదళ్ (ఎస్) నేత దేవెగౌడ కూడా నితీశ్‌కు తక్కువేం కాదు. పలుమార్లు ఆ పార్టీ బీజేపీ, కాంగ్రెస్‌తో చేతులు కలిపింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని బిఎస్‌పి చేతులు కలపని పార్టీ అంటూ లేదు. డీఎంకే, అన్నాడీఎంకే కూడా పొత్తులు మారుస్తూ వచ్చాయి. కనుక బిహార్‌లో జరుగుతున్నది ప్రత్యేకమైన విషయంగా చూడాల్సిన అవసరం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏది అవసరమో అది ఆచరించడం ఆయా పార్టీల నేతలు అలవర్చుకున్నారు. ఇప్పుడు నితీశ్ కుమార్ కూడా అదే ఆచరించారు. దేశంలో రాజకీయాల ప్రమాణాలు రోజురోజుకూ క్షీణిస్తున్న సమయంలో విలువల గురించి ఆలోచించడం వృథా. అంతమాత్రాన ప్రతిపక్షాలు డీలాపడాల్సిన అవసరం లేదు. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే ఇక ప్రజాస్వామ్యాన్ని మరిచిపోవాల్సిందే అని మల్లికార్జున ఖర్గే చెప్పడం కేవలం ఆయనలోని భయాన్ని సూచిస్తోంది. విపక్షాల్లో ఎంతగా భయం ఉంటుందో సహజంగానే మోదీలోనూ అలాంటి భయాలు ఉండివుంటాయి. మళ్లీ గెలవకపోతే అన్న భయం ఆయనలోనూ వెన్నాడుతుంది. ఎందుకంటే మన ప్రజలు ఎవరినూనా గద్దె దించగలరని నిరూపించారు. అందుకే ఇండియా కూటమి జనతా ప్రయోగం మాదిరి విజయం సాధిస్తుందన్న భయం మోదీలో కూడా ఉండివుంటుంది. అందుకే ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు ఆయన ప్రతి అవకాశాన్ని వినియోగించు కుంటున్నారు. నితీశ్‌ను చేరదీసి ప్రతిపక్షాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారు. ఇండియా కూటమి నుంచి నితీశ్ వైదొలగడం రాత్రికిరాత్రి జరిగిన పరిణామంగా చూడరాదు. ఇదంతా పథకం ప్రకారం జరిగిన కుట్ర అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యల్లో నిజం ఉంది. దేశ రాజకీయాల్లో బీజేపీ ధాటిని చూసి భయపడిన నితీశ్ తన సీటును పదిలం చేసుకునే క్రమంలో తిరిగి ఎన్డీఏ గూటికి చేరడమే మంచిదని భావించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండానే దాదాపు రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్న నితీశ్ కుమార్‌కు రాజకీయాల్లో ఎలా మనుగడ సాగించాలో తెలుసు. ఎమ్మెల్సీగా ఉంటూనే సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రి కాగలిగారు. ఈ రికార్డుతోనే ఆయన తన రాజకీయ జీవిత చరమాంకం ముగియాలని కోరుకుంటున్నారు. బిహార్ రాజకీయాల్లో నితీశ్‌కు ఎంతో కొంత బలం లేకపోతే ప్రతి పార్టీ ఆయనతో చేతులు కలపాలని ఎందుకు అనుకుంటుంది అన్న విషయం కూడా ఆలోచించాలి. 2013, 2017, 2022లో మూడుసార్లు బీజేపీని వదుల్చుకున్నప్పుడు నితీశ్‌ను ఘోరంగా తిట్టిపోసిన ఆ పార్టీ నేతలు నాలుగోసారి 2024లో ఆయనను ఎందుకు అక్కున చేర్చుకున్నారు. బీజేపీ లెక్కల ప్రకారం కోయి, కుర్మీ, ధనుక్ వంటి యాదవేతర ఓట్లలో అత్యధికులు నితీశ్ వైపు ఉన్నారు. 14 శాతం యాదవులను మినహాయిస్తే, మిగిలిన 13 శాతం ఎన్డీఏ వైపు మళ్లించేందుకు బీజేపీ కృషి చేస్తోంది. నితీశ్ చొరవతోనే తొలుత ఇండియా కూటమికి కదలిక ఏర్పడింది. ఒకవైపు ప్రతిపక్షాల అవకాశాలను దెబ్బతీస్తూనే బిహార్‌లో బలోపేతం అయ్యేందుకు నితీశ్‌తో బీజేపీ చేతులు కలిపింది. వెనుకబడిన వర్గాలు, దళితులు, మహాదళితులను తన వైపు తిప్పుకునేందుకు మోదీ ఒక పథకం ప్రకారం వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో బీజేపీకి 37.3 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. ప్రతిపక్షాల ఓట్లు చీలిపోవడం ద్వారానే ఆయన విజయం సాధించగలిగారు. 2024 ఎన్నికల్లో మోదీ బీజేపీ 50 శాతం పైగా సాధించాలని పార్టీ నేతలను ఉత్సాహపరుస్తున్నప్పటికీ 63 శాతం బీజేపీ యేతర ఓట్లను చీల్చనిదే అది సాధ్యం కాదని ఆయనకు తెలియనిది కాదు. భారతదేశ రాజకీయాలను పూర్తిగా నియంత్రించేందుకు రానున్న రోజుల్లో మోదీ ఇంకా ఎన్ని ఆయుధాలనైనా ప్రయోగిస్తారు. అవి అప్రజాస్వామికం అన్నది బీజేపీ పట్టించుకోదు. లోక్‌సభ ఎన్నికల్లో గెలిచేందుకు మోదీ సర్వశక్తులు ఒడ్డుతారు. దక్షిణాదిన తెలంగాణ, కర్ణాటకలో సాధించిన ఫలితాలు కాంగ్రెస్ ఇతర రాష్ట్రాల్లో సాధించలేకపోతోంది. జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా బలమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పర్చడం ఇప్పుడు కాంగ్రెస్ దోతపైనే ఆధారపడి ఉంది.


# షర్మిలపై నాని సంచలన వ్యాఖ్యలు



అమరావతి: ఏపీని సర్వనాశనం చేసిన కాంగ్రెస్ ప్రాపకం కోసం షర్మిల పాకులాడటం సరికాదని మంత్రి కొడాలని నాని దుయ్యబట్టారు. సిఎం జగన్ మోహన్ రెడ్డిపై ఎపి కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొడాలి నాని ఆరోపించారు. పది మంది పనికిమాలిన వెధవల్ని వెంటబెట్టుకొని దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బిడ్డని అంటూ రావడం మంచిది కాదని హితువు పలికారు. తెలంగాణలో షర్మిల పరువు తీసుకున్నారని, ఇప్పుడు ఆంధ్రాలో అదే పని లేదని నాని దుయ్యబట్టారు. కనీసం కాంగ్రెస్‌కు ఈసారి ప్రతిపక్షహోదా వచ్చే అవకాశం కూడా లేదని ఎద్దేవా చేశారు. జీరో పర్సెంట్ ఓట్ల శాతం ఉన్న షర్మిల, ఒక శాతం ఓట్లు ఉన్న కాంగ్రెస్‌తో కలిస్తే ఏం జరుగుతుందని చురకలంటించారు. రాజకీయ లబ్ధి కోసమే జగన్‌పై షర్మిల నిందలు వేస్తున్నారని దుయ్యబట్టారు. పార్లమెంట్‌లో గత పదేళ్ల నుంచి ఏపీ సమస్యలపై కాంగ్రెస్ ఎప్పుడైనా మాట్లాడిందా? అని ప్రశ్నించారు. ఎపిలో ఏం జరుగుతుందో కనీసం అవగాహన లేని షర్మిల ఇప్పుడొచ్చి ఏదేదో మాట్లాడటానికి నాని విమర్శలు గుప్పించారు.

# సీఎం రేవంత్ రెడ్డి తొలి పర్యటన ఇంద్రవెల్లే..

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి సీతక్క ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లోని నాగోబా దేవతలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి తొలి పర్యటన ఇక్కడి నుంచే జరుగుతుందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా మొదటి టూర్ ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించారు.. ఉమ్మడి జిల్లా అభివృది కోసం కృషి చేస్తామన్నారు. ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లి బహిరంగ సభ ఉంటుందని ఆమె చెప్పారు. ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించారు. అమరవీరుల స్మృతి వనం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం భూమిపూజ చేస్తారని మంత్రి సీతక్క వెల్లడించారు.సీఎంకి ఆదిలాబాద్ జిల్లాపై ప్రత్యేక అభిమానం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. అభివృద్ధికి ముందడుగు ఇక్కడి నుంచే బాటలు పడుతాయన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడి ఉంది.. రేవంత్ రెడ్డి మొదటి సభ, భట్టి విక్రమార్క పాదయాత్ర ఈ జిల్లా నుంచే ప్రారంభించారు.. అందుకే అధికారంలోకి వచ్చాక మొదటి సభ ఇక్కడ నిర్వహిస్తున్నామని ఆమె



పేర్కొన్నారు. వాళ్ళు కాంగ్రెస్ కట్టిన కడెం ప్రాజెక్టును పట్టించుకోలేదు.. ఎమ్మెల్యే పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు.. భూతులు మాట్లాడుతున్నారు.. కావాలని విమర్శలు చేస్తున్నారని సీతక్క మండిపడ్డారు. ప్రొఫెసర్ కోదండరామ్ ను వాడుకున్నారు.. ఉద్యమ కారులకు గుర్తింపు రాకుండా కుట్రలు పన్నుతున్నారు.. ఉద్యమ పార్టీ కాదు వారిది కుటుంబ పార్టీ అని మంత్రి సీతక్క ఆరోపించారు. ఇంద్రవెల్లి సభకు లక్ష మంది వచ్చే అవకాశం ఉందన్నారు.

## సంపాదకీయం

గురువారం 01-02-2024

# మురుగునీటి పరీక్ష ద్వారా వైరస్ అంచనా!

కరోనా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని తెలుస్తోంది. థాయ్‌లాండ్ గుహ లోని గబ్బిలాల్లో కరోనాకు చెందిన కొత్తవైరస్ ఉన్నట్టు ఇటీవలనే బయటపడగా, చైనాలో మలేషియన్ పాంగోలిన్స్ (అలుగు)లో జిఎక్స్ పి2వి మ్యుటేడెడ్ వెర్షన్‌పై ప్రయోగాలు జరుగుతుండడం, దీని మరణాల రేటు 100 శాతం ఉన్నట్టు తెలియడం ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. ఇక మన దేశంలో కరోనా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాలని భారీ ఎత్తున ఒకవంక పరీక్షలు జరుగుతున్నా మరోవంక కరోనాకు చెందిన కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్నాయి. అలాగే వ్యాక్సిన్లు అందిస్తున్నా ఏదో ఒక చోట కేసులు బయటపడుతున్నాయి. ప్రభుత్వం వెల్లడిస్తున్న గణాంకాలు ఒకలా ఉంటే, క్షేత్ర స్థాయిలో డేటా మరోలా ఉంటోంది. వ్యాధికారక బ్యాక్టీరియా, వైరస్ లేదా ప్రోటోజోవా తదితర రోగకారక క్రిముల మూలాలు రోజుల కొలదీ మురుగునీటిలో పొంచి ఉండి మను గడ కొనసాగిస్తుంటాయి. వివిధ రకాల ఈ వ్యాధికారిక క్రిముల గుట్టు కనుగొనడానికి వ్యర్థ జలాల ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ లేదా పర్యావరణ పర్యవేక్షణ ఎంతో దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ప్రజల నివాస ప్రాంతాల్లో వాడుక నీరుగా ప్రవహించే మురుగు నీటిని ఎప్పటికప్పుడు క్రమం తప్పకుండా పరీక్షిస్తే వీటి వ్యాప్తి ఏ స్థాయిలో ఉందో నికరంగా తెలుస్తుందని పరిశోధకులు సూచిస్తున్నారు. దీనికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించడం కానీ లేబొరేటరీ వంటి భారీ పరికరాల అవసరం కానీ అంతగా ఉండదు. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఈ విధానం ఎంతో మేలు చేస్తుంది. ఈ బ్యాక్టీరియా ఉనికిని లేబొరేటరీ పరీక్షల ద్వారా తెలుసుకోడానికి ముందు ప్రజల వాడుక మురుగు నీటిని పరీక్షిస్తే ఆయా ప్రాంతాల్లో వైరస్ ఉనికి ఏ స్థాయిలో ఉందో ప్రాథమికంగా తెలుస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. పోలియో వైరస్‌ను కనుక్కోడానికి దాదాపు ప్రతి దేశం లోనూ ఇదే పద్ధతిని కొన్ని దశాబ్దాలుగా వినియోగించడం పరిపాటిగా సాగుతోంది. మానవ మలినాల మురుగు నీటి నుంచి పోలియోను కచ్చితంగా కనుక్కోగలి గినప్పుడు ఇతర వ్యాధి కారక బ్యాక్టీరియా లేదా వైరస్‌ను కనుక్కోగలగడం ఏమంత కష్టం కాదని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. సార్క్ కొవిడ్ 2 వైరస్ నుంచి కొత్త వేరియంట్ల వరకు వీటి వ్యాప్తిని కనుక్కోడానికి మురుగు నీటి నమూనాల పరీక్ష ఉపయోగపడుతోందని రెండేళ్ల క్రితమే నిర్ధారణ అయింది. ఉదాహరణకు బెంగళూరులోని టాటా ఇనిస్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిటిఐజిఎస్) చాపకింద నీరులా విస్తరిస్తోన్న ఎక్స్ బిబి.1.16 ఒమిక్రాన్ వేరియంట్‌ను 2022లో బెంగళూరు నగరంలో కనుగొనగలిగారు. 2022 డిసెంబర్ 25న ఎక్స్ బిబి.1.16 ఒమిక్రాన్ జన్యుశ్రేణిని దేశంలో కనుగొనగా, 2022 డిసెంబర్ 1 నుంచి 2023 ఏప్రిల్ 8 వరకు 2856 జన్యుశ్రేణుల ద్వారా ఈ వైరస్ మూలాలను పుణె బిజె మెడికల్ కాలేజీకి చెందిన పరిశోధక బృందం కనుగొనగలిగింది. ఆ సంవత్సరం ఫిబ్రవరిలో 9.3 శాతం వరకు ఉన్న ఈ వైరస్ ఏప్రిల్ మొదటి వారానికి 79.17 శాతానికి పెరిగింది.మార్చి నుంచి ఏప్రిల్‌లో 12,591 వరకు ఈ వైరస్ కేసులు పెరగ్గా, రోజువారీ పాజిటివ్ రేటు 4.39% వరకు ఉన్నట్టు ఆర్‌టి పిసిఆర్ పరీక్షల ద్వారా తేలింది.దీనికి భిన్నంగా పర్యావరణ పర్యవేక్షణలో భాగంగా బెంగళూరులోని 28 సూయెజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నుంచి టాటా ఇన్‌స్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ (టిఐజిఎస్) నమూనాలను సేకరించి పరీక్షించింది. దీంతో బెంగళూరు నగరంలో వైరస్ వ్యాప్తి నికరంగా ఏస్థాయిలో ఉందో తేలింది. 28 సూయెజ్ ప్లాంట్ల నుంచి వారానికి ఒకసారి ఒక నమూనా వంతున సేకరించి పరీక్షించారు. మురుగునీటిలో పొంచి ఉన్న వైరస్ ఆర్‌ఎన్ఎ పోగులు మార్చి మొదటి నుంచి పెరుగుతూ ఏప్రిల్ 1 నాటికి అత్యంత గరిష్ఠ స్థాయికి చేరాయని బయటపడింది. ఈ స్థాయిలో ప్రతి మిల్లీలీటరు మురుగునీటిలో 80,000 వైరస్ కాపీలు కనిపిం చడంతో బెంగళూరు నగరం మట్టుకు కొన్ని వేలమంది వైరస్ బాధితుల య్యారని నిర్ధారణ అయింది. తాము మురుగునీటిలో వైరస్‌తాలూకు ఆర్‌ఎన్ఎ పోగులు మాత్రమే కనుగొన్నాం తప్ప వైరస్ పోగు కాదని టిఐజిఎస్ డైరెక్టర్ రాకేష్ మిశ్రా వెల్లడించారు. ఒకరికి సోకితే 10 మిలియన్ కాపీలను వ్యాపింప చేస్తారని అంచనాగా చెప్పారు. ప్రతి ప్లాంట్‌లో ప్రాసెస్ చేసిన మురుగునీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఎంత మందికి వైరస్ సోకిందో సులువుగా లెక్కగట్టవచ్చు. దీన్ని బట్టి 2022 జనవరిలో కొవిడ్19 వేవ్ ఉద్ధృతంగా వ్యాప్తి చెందడానికి బిఎ.1,బిఎ.2 ఒమిక్రాన్ వేరియంట్లు దోహదం చేశాయని పరిశోధకులు వివరించారు. దేశం మొత్తం మీద 2022 మార్చి ఏప్రిల్ మధ్య కాలంలో ఎక్స్ బిబి.1.16 ఒమిక్రాన్ వ్యాప్తి చాలా జోరుగా సాగింది. బెంగళూరు నగరం మొత్తం మీద ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఉన్నందున, నగరంలో ఏ ప్రాంతంలో వైరస్ బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారో వైరస్ సంఖ్యను బట్టి చెప్పవచ్చని డాక్టర్ రాకేష్ మిశ్రా చెప్పారు. మురుగునీటి పరీక్ష నగరంలో ఇన్‌ఫెక్షన్ల మౌలిక చిత్రాన్ని చెప్పగలుగుతుంది. దీని బట్టే పౌర పాలనా యంత్రాం గాన్ని అప్రమత్తం చేయవచ్చు. బయటపడకుండా అంతర్లీనంగా ఏ కొత్త వైరస్ వ్యాపించినా మురుగునీటి పరీక్షతోనే దాని ఉనికి తెలిసిపోతుంది. రోజువారీ పరీక్షలతో నిమిత్తం లేకుండా, లక్షణాలు కనిపించినప్పటికీ పరీక్షలు చేయించుకోడానికి కొందరు వెనుకాడుతుం టారు. పైకి కనిపించని (అసింప్టమేటిక్) లక్షణాలతో కొందరుండగా, కొన్ని లక్షణాలు మాత్రమే కనిపించే (ఒలిగోసింప్టమేటిక్ ) కేసులు కూడా ఉంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వ్యర్థ జలాల పరీక్ష అన్నది పర్యావరణ పర్యవేక్షణలో అత్యంత కీలకమైనది. దీనివల్ల ఒనగూడిన పెద్ద ప్రయోజనం ఏమంటే వైరస్ సోకిన వారు పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవడం కానీ, పరీక్ష సౌకర్యాలు కల్పించవలసి రావడం కానీ అక్కర లేదు. అలాగే మురుగునీటిలో ఆర్ఎన్ఎ పోగుల్ని పరీక్షించ డం కూడా సులువే. కరోనా మహమ్మారి ముమ్మరంగా వ్యాపిస్తున్న సమయంలో అభివృద్ధి చెందిన దేశాల పరిశోధకులు వ్యర్థ జలాల పరీక్షల ద్వారా మంకీపాక్స్, ఇన్‌ఫ్లుయెంజా, కలరా వంటి వ్యాధుల ఉనికిని తెలుసుకోగలిగారు. గత ఏడాది నవంబర్‌లో జర్నల్ సైన్స్ ట్రాన్స్‌లేషనల్ మెడిసిన్‌లో ప్రచురించిన పరిశోధన పత్రంలో అమెరికాకు చెందిన పరిశోధకులు డెంగ్యు, మలేరియా, జికా, టైఫాయిడ్ తదితర వైరస్‌లను కనుక్కోడానికి వ్యర్థ జలాల పరీక్షలను ముమ్మరం చేయడం అత్యంత అవసరమని ప్రతిపాదించారు. అయితే అమెరికా, ఐరోపా దేశాల్లో డెంగ్యూ కేసులు అంతగా ఉండవు. ఈ నేపథ్యంలో భారత్ వంటి ఉష్ణమండల దేశాల్లో కేవలం మానవ విసర్జిత వ్యర్థ జలాల ద్వారానే మలేరియా, డెంగ్యూ కేసులనన్నిటినీ అంచనా వేయగలమని ఒక నిర్ధారణకి రాలేం. డెంగ్యూ విషయం లో మనుషులు విసర్జించిన మలినాల ద్వారా వైరస్ రావడం చాలా తక్కువ.

# సాగునీటి శాఖ మంత్రి ఇలాకా కోసం.. ఎస్సారెస్పీ స్టేజ్ -1 ఆయకట్టు పణం



హైదరాబాద్, సాగునీటి శాఖ మంత్రి ఇలాకా కోసం ఎస్సారెస్పీ 1 ఆయకట్టును పణంగా పెడుతున్నారు. టెయిల్ టు హెడ్ మాటున జలాలను సూర్యాపేటకు తరలించుకుపోతున్నారు. స్టేజ్ 1 డిస్ట్రిబ్యూటరీలకు నామమాత్రంగా జలాలను విడుదల చేస్తూ స్టేజ్ 2కి పూర్తిస్థాయిలో నీళ్లను మళ్లిస్తున్నారు. దీంతో ఆందోళనలో ఉన్న ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు వారాలకు మించి సాగునీళ్లు ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నదని అధికారులు వెల్లడిస్తున్నారు. మరోవైపు కాళేశ్వరం ద్వారా జలాలను ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తున్నది. వెరసి ఎస్సారెస్పీ ఆయకట్టు మొత్తం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారే దుస్థితి నెలకొంది. ఎస్సారెస్పీ స్టేజ్ 1లో అంటే ఎల్ఎండీకి ఎగువన అంటే ఎస్సారెస్పీ నుంచి కాకతీయకాలువ 0-146 ఎకరాలు ఎల్ఎండీ వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయనా కెల్ 146-284 ప్రాంతం వరకు అంటే మైలారం వరకు 5,05720 ఎకరాలు మొత్తంగా 9,68,400 ఎకరాలు నీళ్లివ్వాల్సి ఉంది.ఎస్సారెస్పీ నుంచి ఎల్ఎండీ వరకు కాకతీయ ప్రధాన కాలువ పూర్తిస్థాయి సామర్థ్యం 9,700 క్యూసెక్కులు, కాగా ప్రస్తుతం కేవలం 6,500 క్యూసెక్కులను మాత్రమే విడుదల చేస్తున్నారు. ఎల్ఎండీ దిగువ నుంచి బయ్యన్నవాగు వరకు కాలువ ప్రవాహ సామర్థ్యం 6 వేల క్యూసెక్కులు కాగా, ప్రస్తుతం 4 వేల క్యూసెక్కులు తక్కువగానే విడుదల అవుతున్నాయి. నిరుడికన్నా చాలా తక్కువ పరిమాణంలో నీటిని వదులు తున్నారు. ఇదిలా ఉండగా ఎస్సారెస్పీ నుంచి ఎల్ఎండీ వరకు 94 డిస్ట్రిబ్యూటరీలు ఉన్నాయి. ఎల్ఎండీ దిగువన బయ్యన్నవాగు వరకు మొత్తంగా దాదాపు 54 డిస్ట్రిబ్యూటరీ మెయిన్ కెనాల్స్ ఉన్నాయి. ప్రధాన కాలువకే తక్కువ మొత్తంలో నీటిని విడుదల చేసే పరిస్థితి డిస్ట్రిబ్యూటరీలకు సరిపడా నీరందని పరిస్థితి నెలకొంది. అదీగాక కాలువలపై వేల సంఖ్యలో మోటర్లను పెట్టి ఎగువన ఉన్న రైతులు నీటిని పంపింగ్ చేస్తున్నారు. దిగువకు మరింత తక్కువ మొత్తంలో జలాలు చేరుతున్నాయి. ఆయా డిస్ట్రిబ్యూటరీల్లోని చివరి ఆయకట్టుకు నీరందని దుస్థితి నెలకొంది.

కాలువ సగం భాగం వరకు

ఈ ఏడాది యాసంగికి ఎస్సారెస్పీ స్టేజ్ 1లో పూర్తిస్థాయి ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆ మేరకు వివరాలను కూడా. అయితే ప్రస్తుతం స్టేజ్ 1లో ఉన్న అనేక డిస్ట్రిబ్యూటరీలకు నీటి విడుదలను నిలుపుదల చేశారు. సాగునీరివ్వలేమని రైతులకు తేల్చిచెపుతున్నారు. ప్రధాన కాలువ నుంచి డిస్ట్రిబ్యూటరీలకు నామమాత్రంగా నీటిని విడుదల చేస్తున్నారు. అదీగాక డిస్ట్రిబ్యూటరీ కింద సగం మేరకే నీటి విడుదలను పరిమితం చేస్తున్నారు. ఎల్ఎండీ దిగువన డీ 53, డీ 86, డీ 39లోనే పూర్తిస్థాయిలో సాగునీరందని పరిస్థితి నెలకొంది. ఎల్ఎండీ దిగువన పరిస్థితి మరింత దయనీయంగా మారింది.డీబీఎం 38 కెనాల్ ద్వారా భూపాలపల్లి జిల్లా రేగొండ, చిట్యాల, టేకుమట్ల ప్రాంతాలకు సాగునీరందాల్సి ఉంది. ప్రస్తుతం ఆ కాలువ 40వ కిలోమీటర్‌కే అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన చిట్యాల, టేకుమట్లకు నీటివిడుదలను పూర్తిగా నిలిపివేశారు. అదేవిధంగా డీబీఎం 40 ద్వారా నల్లబెల్లి, నర్సంపేట తదితర మండలాలకు సాగునీరందాల్సి ఉంది. నిరుడు నిండుగా పారిన కాలువ నేడు నామమాత్రంగా పారుతోంది. ఒక్క నర్సంపేట మండలంలోనే దాదాపు 17 గ్రామాలకు సాగునీరందడం లేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అదేవిధంగా డీబీఎం 15 కింద ఇల్లంతకుంట మండలానికి మాత్రమే మోస్తరుగా సాగునీరందుతుండగా, దిగువ ఆయకట్టుకు నీరందడం లేదని రైతులు వాపోతున్నారు. డీబీఎం 6, 7, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో డీబీఎం-48, 60 ఇలా ఇంచుమించు అన్ని డిస్ట్రిబ్యూటరీల కింద ఇదే పరిస్థితి నెలకొంది. డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని సగం ఆయకట్టుకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్న పరిస్థితి.

స్టేజ్ 1 ఆయకట్టును పణం పెట్టి స్టేజ్ 2కు

కాకతీయ కాలువను 284 కిలోమీటరు నుండి 347 కిలోమీటరు వరకు ఎస్సారెస్పీ స్టేజ్ 2గా పిలుస్తారు. డీబీఎం 54 నుంచి డీబీఎం 71 వరకు ఉంది. తర్వాత ఇది మూసీలో కలుస్తుంది. కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట తదితర ప్రాంతాలకు సాగునీటిని అందించాల్సి ఉంది. స్టేజ్ 2 కాలువ ప్రవాహ సామర్థ్యం 4 వేల క్యూసెక్కులు కాగా ప్రస్తుతం 3వేల క్యూసెక్కుల మేరకు విడుదల చేస్తున్నారు. అయితే ప్రస్తుతం ఎస్సారెస్పీ స్టేజ్1 ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీటిని నిలబెట్టుకోలేక స్టేజ్ 2 ఆయకట్టుకు సాగునీటిని విడుదల చేస్తోంది. స్టేజ్ 1 డిస్ట్రిబ్యూటరీలకు ఎక్కడిక్కడ కోత పెడుతూ, సామర్థ్యం మేరకు జలాలను విడుదల చేయకుండా, కేవలం కంటితుడుపుగా నీటిని విడుదల చేస్తూ స్టేజ్ 2 ఆయకట్టుకు నీటిని మళ్లిస్తున్నారు. సాగునీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒత్తిడిమేరకే ఎగువన ఆయకట్టుకు కోత పెడుతూ దిగువ ఆయకట్టుకు నీటిని తరలిస్తున్నారని తెలుస్తున్నది. అదేమని అడిగితే గతంలో ఉన్న టెయిల్‌టు హెడ్ (చివరి నుంచి మొదలు) పద్ధతినే ప్రస్తుతం అనుసరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టుల్లో సమృద్ధిగా జలాలు ఉన్నప్పుడే ఆ పద్ధతిని అమలు చేయడం పరిపాటి. కానీ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీరుడి కన్నా తక్కువ మొత్తంలో నీటి నిల్వలు ఉన్నా ఇంకా దిగువ ఆయకట్టును విడిచి పెట్టి ఆయకట్టుకు నీటిని విడుదల చేయడమేంటని ఆయకట్టు రైతులు ప్రశ్నిస్తున్నారు. అదీగాక వారంపాటు నీటిని విడుదల చేయవలసి ఉండగా కేవలం రెండు, మూడు రోజులు మాత్రమే డిస్ట్రిబ్యూటరీలకు నీటిని విడుదల చేసిన రైతులు వాపోతున్నారు.

రెండో మార్చి వారం వరకు

ప్రస్తుతం ఎస్సారెస్పీ ఆయకట్టుకు సంబంధించిన ప్రాజెక్టుల్లో కేవలం మార్చి 2వ వారం వరకు మాత్రమే సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు వెల్లడిస్తున్నారు. పూర్తిస్థాయిలో సాగునీటిని అందించే పరిస్థితి లేదని తేల్చిచెబుతున్నారు. ప్రస్తుతం ఎస్సారెస్పీలో 50 టీఎంసీలు, ఎల్లంపల్లిలో 12.77 టీఎంసీలు, మిడ్‌మానేర్ 15.76 టీఎంసీలు, ఎల్ఎండీలో 16.49 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఇక ఎస్సారెస్పీ జలాలపై ఆధారపడిన చౌటుపల్లి హన్మంతరెడ్డి, అలీసాగర్, గుత్ప ఎత్తిపోతల ఆయకట్టు కూడా ఉంది. ఎల్లంపల్లి నుంచి హైదరాబాద్ జలాలు కూడా ఇవ్వాల్సి ఉంది. ఇప్పటికే ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకు ఎల్ఎండీకి 3 టీఎంసీల మేరకు జలాలను తరలించామని, ఇక అంతకు మించి ఇవ్వలేమని అధికారులు చేతులు ఎత్తేస్తున్నారు.

# దేశంలో కులగణన రాజకీయాలు !

న్యూఢిల్లీ,దేశంలో కుల రాజకీయాలు, వర్గ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయ నాయకుల ఎజెండా ఓట్లు కొల్లగొట్ట డమే తప్ప మరోటి కాదు. కులాల వారీగా విభజించి ఓట్లు కొల్లగొట్టే ఎత్తులకు ప్రయత్నాలు మొదలయ్యాయి. దీనిని అడ్డుకోవాలన్న ధ్యాస మేధావివర్గంలో లేకుండా పోతోంది. బీహార్‌లో మొదలైన కులగణన చిచ్చు..ఇప్పుడు దేశంలో క్యాన్సర్‌లా విస్తరిస్తోంది. నిజానికి ఆర్థిక అసమానతలపై జనాభా గణన జరగాలి. ఏ గ్రామానికి వెళ్లినా ఉన్నవారెవరో..లేని వారెవరో ప్రత్యక్షంగా కనినిస్తుంది. ఇళ్లు ఉన్నవారు లేని వారు కూడా కనినిస్తారు. ఆర్థికంగా బలవంతులు ఎవ్వరో..బలహీనులు ఎవ్వరో కనిపిస్తుంది. అంతెందుకు ఇప్పుడున్న తెల్ల రేషన్ కార్డుదారుల్లో వేలాదిమంది ఆర్థికంగా ఉన్నతవర్గాలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ పొందేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెల్ల కార్డులు పొందారు. ఈ రెండు రాష్ట్రాల్లో కార్డుల ఆధారంగా వారి ఆర్థికస్థితిగతులను లెక్క కట్టగలమా అన్నది చెప్పాలి. కులగణన చేపట్టాలని ఇరు తెలుగు రాష్ట్రాల్లో తీసుకున్న నిర్ణయం వల్ల కులాల సంఖ్య తేలవచ్చు.. కానీ ఆర్థికస్థితిగతులు తేలవు. కులాల కుంపట్లు పోవాలని కోరుతున్న వారే ఇప్పుడీ కులగణనకు పూనుకోవడం దారుణం. కారణమేంటంటే కులాల వారీగా ఓట్లు పొందాలన్న రాజకీయ కారణమే వారిని ఇలా చేయిస్తోంది. సామాజిక వెనకబాటుతనం గతంలో లాగా లేదు. కులాల మధ్య అంతరాలను తొలగించాల్సిందే. సమాజంలో అంతా ఒక్కటే అన్న భావన పెంపొందించే చర్యలు కావాలి. కులాల ఆధారంగా ఇది సాధ్యం కాదు. దేశ రాజకీయాల్లో ఇప్పుడు వీస్తున్న గాలి కులగణన, అంటే వెనుకబడిన తరగతుల జనాభా లెక్కలు తేల్చడం, కులాల వారీగా జన గణనను చేపట్టడం మాత్రమే అవుతుంది. అలాంటి వారి ఆర్థిక స్థితిగతులను కూడా చేపడితే..ముమ్ముందు వెకబడిన వర్గాలకు ఏవైనా పథకాలు అమలు చేయాలన్నప్పుడు ఇలాంటి వారిని గుర్తించడం సులవు కాగలదు. జాతీయ స్థాయిలో దీనిని నిర్వహించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరించింది. ఇది సమాజాంలో అసంతృప్తులకు, విభజనకు కారణం అవుతుందని భావించారు. ఇది ముమ్మాటికీ నిజం. దీంతో సమాజంలో చీలిక వస్తుంది. అంతరాలు ఏర్పడుతాయి. అయితే ఈ వాదాన్ని ఎవ్వరు కూడా పట్టించు కోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో కులగణనకు అంగీకరించింది. ఈ క్రమంలో తెలంగాణలో కులగణనకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూనుకుంటోంది. గతంలోనే బీహార్ లోని నితీశ్ కుమార్ నాయకత్వంలోని జెడి (యు)-, ఆర్‌జెడిల మహాఘట్ బంధన్ ప్రభుత్వం తొలిసారిగా ఆ రాష్ట్రంలో కులప్రాతిపదిక జనాభాలెక్కల సేకరణను పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ కూడా దీనిని చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన ఆవశ్యకతను గుర్తించి తాము అధికారంలోకి వస్తే జాతీయ స్థాయిలో దీనిని జరిపిస్తామని ప్రకటించారు. తెలంగాణలో కులగణనను చేపడతామని మొన్న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ వాగ్దానం చేశారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తాజాగా నిర్ణయం తీసుకొంది. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణనకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడతారని తెలుస్తున్నది. దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు ప్రత్యేక కమిటీ వేసి బీహార్‌లో జరిగిన పద్ధతిని అధ్యయనం చేయించనున్నారని సమాచారం. రాష్ట్రంలో



కులగణన చేపట్టబోతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ అభినందించారు. ఎందుకంటగే ప్రకటించిన హామీ మేరకు ముందుకు సాగుతున్నారు. నిజానికి దీని అవసరం లేదని వారు గుర్తించడం లేదు. సమాజంలో అంతరాలను తొలగించే ప్రయత్నం కానీ, అధ్యయనం కానీ జరగడం లేదు. దేశంలో అత్యధిక జనం ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారు. సగానికి మించిన జన సంఖ్య సరైన తిండి, ఇల్లు, ఇతర మానవీయ జీవన సౌకర్యాలకు దూరంగా బతుకుతున్నారు. ఈ పేదరికం అన్నది కులాన్ని అంటిపెట్టుకొని లేదు.. ఉన్నతవర్గాలుగా చెబుతున్న అనేక కులాల్లో పేదలు లెక్కకు మిక్కిలి ఉన్నారు. బ్రాహ్మణవర్గాల్లో నేటికీ యాచకవృత్తితో బతుకుతున్న వారు లక్షల్లో ఉన్నారు. వీరిని ఉన్నత కులాలుగా పిలుస్తున్నా..వీరికి ఏ పథకం అందడం లేదు. నిజానికి భారతదేశంలో శ్రామికవర్గాలకు చెందిన వారే ఇప్పటికీ దుర్భర దారిద్య్రంలో ఉన్నారు. ఇందులో అన్ని కులాల వారు ఉన్నారు. తమ బతుకుదెరవు కోసం వీరు నిత్యకూలీలుగా ఉన్నారు. వీరికి సరైన న్యాయం జరగాలంటే కులాలవారీ జనగణన అవసరం లేదు. కుటుంబాల ఆధారంగా ఆర్థిక గణన జరగాలి. కొత్తగా మరికొన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలన్న ఆలోచనలు కూడా మంచిది కాదు. అమెరికాలో నేటికీ కులాల ఆధారంగా లెక్కలు తీయడం లేదు. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లిన వారు తమ కులాల గురించి మాట్లాడడం లేదు. బ్రిటిష్ వారు 1931లో సేకరించిన కులాలవారీ లెక్కల తరవాత సమాజంలో మార్పులు వచ్చాయి. అనేక కులాల వారు స్వశక్తితో పైకి వచ్చారు. తమకంటే హోదాను ఏర్పరచుకున్నారు. సమాజంలో ఉన్నతవర్గాలుగా చెలామణి అవుతున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికీ కులాల కుంపట్ల మీదనే ఆధారపడుతున్నాయి. ఏ వర్గానికి, ఏ మేలు చేయాలన్నా కులాల ఆధారంగానే లెక్కలు వేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. నిజానికి సమగ్ర సామాజిక సర్వే తప్పనిసరి. విద్య, ఉద్యోగాల్లో దక్కుతున్న రిజర్వేషన్లు అర్హులకు దక్కడం లేదు. రిజర్వేషన్లు పొందిన వారు ఆర్థికంగా బాగుపడ్డా ఇంకా కులాల ఆధారంగా లబ్ది పొందుతు న్నారు. దీనిని తొలుత నిర్మూలించాలి. కులాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం మంచిదే అయినా.. అర్హులను కూడా గుర్తించాలి. అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి. ఆర్తిక అసమానతలే ఇందుకు గీటురాయి కావాలి. కులగణన ఆధారంగా కేవలం రాజకీయంగా మాత్రమే లబ్ది పొందగలరని భావించాలి.

# కరీంనగర్‌కు నిధులపై బండి చర్చకు రావాలి

కరీంనగర్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చావో బండి సంజయ్ చర్చకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు డిమాండ్ చేశారు. బండి సంజయ్ మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని కూడా అన్నారు. నోరు ఉంది కదా అని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పై తప్పుడు కూతలు కూస్తే ఇక్కడ చూస్తూ ఊరుకునేవారు లేరని కూడా హెచ్చరించారు. ఎన్నికలు రాగానే మతం ముసుగులో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి ఎంతో చూపించేందు చర్చకు సిద్ధం కావాలని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ విద్యార్థి,యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, ద్యావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతిలు అన్నారు. కరీంనగర్ లోని మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బోయినపల్లి వినోద్ కుమార్ నాస్తికుడు అని తప్పుడు కూతలు కూస్తున్నావని మండిపడ్డారు. బోయినపల్లి వినోద్ కుమార్ గారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటు లో గళమెత్తిన గొప్ప వ్యక్తన్నారు.బండి సంజయ్ ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో చూపించు...కేంద్రం నుంచి ఏడాదికోసారి రెగ్యులర్ గా వచ్చే నిధులు కూడా తెచ్చినట్లు బిల్డప్ లు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీ అయ్యాక రైల్వే లైన్ మంజూరు చేయించారు... కనీసం కరీంనగర్ కు ఆర్ఓబి అయినా తెచ్చావా బండి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాని బండి సంజయ్...ఎన్నికలు రాగానే మతం ముసుగు వేసుకుని రాజకీయాలు చేస్తున్నారని, దమ్ము ఉంటే ప్రజాక్షేత్రంలో చేసిన అభివృద్ధి చూపించి మాట్లాడలని అన్నారు. దేవుళ్ళ పేరు చెప్పి ఎవరు వ్యాపారం..రాజకీయాలు చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. కరీంనగర్ నడిఒడ్డున టీటీడీ నుంచి 25 కోట్ల నిధులు తెచ్చి వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం చేయించిన ఘనత బోయినపల్లి వినోద్ కుమార్‌దని అన్నారు. వేములవాడ, కొండగట్టు ఆలయాల నిర్మాణాలకు బండి సంజయ్ నయాపైసా అయినా తెచ్చారా అని వారు ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న బండి సంజయ్ కి ప్రజలు గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. మా బోయినపల్లి వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల అనుమతులతో పాటు పవర్ ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చారని అన్నారు. ఐదేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిదిలో ఒక్క నవోదయ పాఠశాల అయినా తెచ్చావ...ఏమన్న అంటే శివమ్ ఎత్తే మాది..శవం ఎత్తే మీది అంటూ ప్రజల మనోభావాలతో ఆడుకుంటున్నావ్ తప్ప నీ ఎప్పుడైనా అభివృద్ధి చేశావా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గవ్వ వంశీధర్ రెడ్డి, బండ వెనుయాదవ్, శ్రావణ్ పటేల్ ,సత్తినేని శ్రీనివాస్, ప్రదీప్, తరుణ్, నవీన్, ఓంకార్, సాయికృష్ణ, జశ్వంత్, శ్రీనివాస్, స్వామి, ప్రదీప్, మణిదీప్, మహేందర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో కొత్త హుషారు

విజయవాడ, : ఉమ్మడి కృష్ణా జిల్లా వైసీపీలో కొత్త హుషారు కనపడుతోంది. నిన్నటి వరకూ అలకబూనిన మల్లాది విష్ణు కూడా పార్టీ నిర్ణయమే శిరోధార్యమని ప్రకటించడంతో బెజవాడలో మళ్లీ సత్తా చాటుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఈనెల 30 జిల్లా పార్టీ కేడర్‌తో సీఎం జగన్ నిర్వహించే సమావేశానికి సైతం భారీగా తరలివెళ్లేలా కసరత్తు చేస్తున్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోటగా ఉన్న ఉమ్మడి కృష్ణా జిల్లాలో గత ఎన్నికల్లో వైసీపీ దూసుకుపోయింది. ఈసారి కూడా గత ఎన్నికల ఫలితాలే పునరావృతం అయ్యేలా అధిష్టానం జిల్లాపై ముందు నుంచే ఫుల్ ఫోక్స్ చేసింది. ఇందులో భాగంగా జిల్లాలో ముగ్గురు సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించింది వైసీపీ అధిష్టానం. పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారథి, తిరువూరు ఎమ్మెల్యే రక్షణ నిధి, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్థానంలో కొత్త ఇంచార్జిలను నియమించింది.విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్థానంలో పక్క నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్న వెలంపల్లి శ్రీనివాస్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. పార్ధసారథి, రక్షణ నిధిలు పార్టీ అధిష్టానం నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ.. మల్లాది విష్ణు మాత్రం మౌనంగా ఉండిపోయారు. వెలంపల్లికి సహకారం అందించేది లేనిది కూడా స్పష్టంగా చెప్పలేదు. విష్ణుతో పలుమార్లు వెలంపల్లి భేటీ అయినప్పటికీ ఆయన నుంచి ఎలాంటి హామీ రాలేదు. చివరకు సెంట్రల్ నియోజకవర్గం అభివృద్ధిపై వెలంపల్లి విజయవాడ కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీటింగ్‌కు కూడా మల్లాది హాజరుకాలేదు. దీంతో అసలు మల్లాది విష్ణు ఏం చేయనున్నారనే అనుమానం మొదలైంది. విష్ణు లేకుండానే సెంట్రల్ నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన వెలంపల్లి డివిజన్ పర్యటనలు మొదలుపెట్టారు. అప్పటికే విష్ణు వెంట ఉండే కార్పొరేటర్లు చాలామంది వెలంపల్లికి మద్దతు ప్రకటించారు. సెంట్రల్ నియోజకవర్గంలో తన కొత్త కార్యాలయం ప్రారంభోత్సవానికి విష్ణును వెలంపల్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి కొన్ని గంటల ముందు మల్లాది విష్ణు తన అనుచరులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. వెలంపల్లికి సహకిరంచేది లేదని చాలామంది మల్లాదు సన్నిహితులు చెబుతున్నా.. మల్లాది విష్ణు మాత్రం మెట్టు దిగారు. పార్టీ నిర్ణయమే తనకు శిరోధార్యం అని కార్యకర్తలకు తేల్చి చెప్పారు. దీంతో మల్లాది మెత్తబడిపోయారు. అన్ని ఊహాగానాలకు చెక్ పెడుతూ వెలంపల్లి కొత్త కార్యాలయ ప్రారంభోత్సవానికి మల్లాది విష్ణు హాజరయ్యారు. పార్టీ కొత్త ఆఫీస్ వద్దకు వచ్చిన మల్లాది విష్ణు, వెలంపల్లి ఒకరినొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈ సీన్ తో సెంట్రల్ నియోజకవర్గ వైసీపీలో నెలకొన్న అన్ని గొడవలకు ఫుల్ స్టాప్ పడినట్లయ్యింది. ఇదే వేదికపై పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డితో పాటు ఎంపీ కేశినేని నాని, ఇతర ముఖ్య నేతలు కూడా ఉన్నారు. విష్ణుకు మరింత పెద్ద బాధ్యతలు అప్పగించనున్నట్లు సజ్జల చెప్పారు.మరోవైపు ఉమ్మడి కృష్ణా జిల్లాలో నూజివీడు, కైకలూరు మినహా మిగిలిన నియోజకవర్గాల ఇంచార్జిలు, పరిశీలకులతో రీజినల్ కోఆర్డినేటర్లు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మర్రి రాజశేఖర్ సమావేశమయ్యారు. ఈనెల 27 నుంచి సీఎం జగన్ రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో కేడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేసారు. పలు జిల్లాల పార్టీ శ్రేణులను కలిపి ఒకచోట సమావేశం అవుతారు. దీంట్లో భాగంగా ఈనెల 30న ఏలూరులో వైసీపీ ప్రాంతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో ఉమ్మడి పశ్చిమ గోదావరి,ఉమ్మడి కృష్ణా జిల్లాల కేడర్‌తో సీఎం సమావేశం కానున్నారు. ఆ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో ఉన్న గృహసారథులు, గ్రామస్థాయి ముఖ్య నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఒక్కో నియోజకవర్గం నుంచి పదివేల మంది పార్టీ ప్రతినిథులు ఈ సమావేశానికి హాజరయ్యేలా చూడాలని ఈ సమావేశంలో నేతలు దిశానిర్దేశం చేశారు. కేడర్ ను సీఎం జగన్ దగ్గర చేసుకోవడం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలుపుపై వారికి దిశానిర్దేశం చేస్తారని ఆ పార్టీ నేతలు చెప్పారు. సీఎం జగన్ ప్రాంతీయ సమావేశానికి ముందు జిల్లాలో మొత్తం పరిస్థితులు

# తెల్లాపూర్‌లో గద్దర్ విగ్రహం ఏర్పాటు

సంగారెడ్డి, ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధి తెల్లాపూర్ మున్సిపాలిటీలోని రామచంద్రాపురంలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లభించింది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించింది. గద్దర్ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ ప్రభుత్వం మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రజాకవి గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానన్న రేవంత్‌రెడ్డి మాటను ఇచ్చారు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని తెల్లాపూర్ మున్సిపాలిటీ చేసిన తీర్మానాన్ని హెచ్ఎండీఏ ఆమోదించింది. ఈ నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ రేవంత్ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజా యుద్ధ నౌకగా పేరుగడించిన గద్దర్ అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణించిన సమయంలో రాజకీయ పార్టీలు స్పందించిన తీరు అప్పట్లో చర్చకు దారి తీశాయి. అయితే టీపీసీసీ చీఫగా ఉన్న రేవంత్ రెడ్డి మాత్రం గద్దర్ అంతిమయాత్రలో అన్నీ తానై ముందుకు నడిపించారు. గద్దర్ మరణ వార్త తెలిసిన వెంటనే ఆస్పత్రికి చేరుకున్న రేవంత్.. భౌతికకాయాన్ని ఎల్బీస్టేడియంకు తరలించడం దగ్గర నుంచి అంతిమయాత్ర, అంత్యక్రియలు ఇలా అన్నింటిలో ముందుండి నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు జరిగినప్పటికీ.. అక్కడ అన్నీ చూసుకుంది మాత్రం రేవంత్ రెడ్డే. మొత్తానికి గద్దర్‌ను కాంగ్రెస్ తన సొంతమనిషిలా చూసుకుని ఘనంగా వీడ్కోలు పలికింది. కాగా.. గద్దర్ తన కుమారుడు సూర్యను రాజకీయాల్లో తీసుకురావాలని ఎంతగానో ప్రయత్నిం చారు. అనుకున్నదే తడువుగా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలిసి కుమారుడితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్త పార్టీ పెట్టాలన్న ఆలోచనను కూడా పక్కన పెట్టి చివరకు వరకు కాంగ్రెస్ పార్టీతో సత్సంబంధాలను కొనసాగించారు. అయితే కుమారుడిని రాజకీయాల్లో ఉన్నంత స్థాయిలో చూడాలన్న కోరిక తీరకుండానే గద్దర్ ప్రాణాలు వదిలారు. అయితే గద్దర్ కోరికను నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుకు వచ్చింది. గద్దర్ కుటుంబానికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కుమారుడికి బదులుగా గద్దర్ కుమార్తె వెన్నెలకు గత ఎన్నికల్లో హైదరాబాద్ కంటోన్మెంట్ టికెట్‌ను కేటాయించింది. అయితే ఆ ఎన్నికల్లో వెన్నెల ఓటమిపాలయ్యారు.

# ప్రభుత్వ వ్యతిరేకత...

విజయవాడ,ఏపిలో ఇటీవలి వరుస ఆందోళనలు అధికార వైసిపిపై తీవ్ర వ్యతిరేకతను చాటాయి. ఈ ప్రభుత్వం తమను పట్టించుకోదన్న వైఖరిలో పలు రంగాలు ఉన్నాయి. మరింత మెరుగైన వేతనాలు, ప్రయోజనాలు కావాలని వివిధ విభాగాలకు చెందిన వేలాదిమంది కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. అనేక సంఘాలు ఇప్పటికే నిరసనలకు దిగడమో లేదా ఎన్నికల్లోగా ఆందోళనలు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించడమో చేస్తున్నాయి. వారి డిమాండ్లను పరిశీలిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో వారితో కొంతమంది మాత్రమే తాత్కాలికంగా తమ ఆందోళనలను ఆపారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సైతం ప్రభుత్వంతో కొంత కాలంగా పోరాడు తున్నారు. ఎస్మాను ప్రయోగించడం ద్వారా ఆందోళనలను అణగదొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ అంగన్‌వాడీలు తమ పట్టును ఏమాత్రమూ సడలించ లేదు. ఆందోళన విరమించలేదు. తమ డిమాండ్లన్నింటికీ ప్రభుత్వం ఆమోదించేవరకు సమ్మె కొనసాగి తీరుతుందని స్పష్టం చేశారు. న్యాయమైన తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం దీర్ఘకాలంగా ఉదాసీనంగా వ్యవహరించడంపై ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దశలవారీగా నిరసనలు చేపట్టేందుకు ఎ.పి. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ సమాయత్తమవుతోంది. విజయవాడలో ఫిబ్రవరి మొదటి వారంలో మహాధర్నాతో ముగించాలని భావిస్తోంది. రూ. 18 వేల కోట్ల మేరకు వివిధ పద్దుల కింద పెండింగ్ వున్న తమ బకాయిలు, ఎరియర్లను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పారా మెడికల్ సిబ్బంది, 104, 108 అంబులెన్స్ సర్వీసుల్లో పని చేస్తున్న ఇతర ఉద్యోగులు జనవరి 23 నుంచి ప్రతిపాదిత సమ్మెకు ఆరోగ్య శాఖకు నోటీసు ఇచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు, ఇతర ప్రోత్సాహకాలను పెంచాలని వారు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఔట్‌సోర్స్‌డ్ సర్వీసెస్ కార్పొరేషన్‌లో తమని భాగం చేసినట్లైతే ఇవన్నీ తమకు వస్తాయని వారు పేర్కొంటున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మితో చర్చలకు తమ నేతలను ఆహ్వానించడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ వర్కర్లు తాత్కాలికంగా సమ్మె విరమించారు. దాదాపు 55,400 మంది అక్రిడెటెడ్ సామాజిక ఆరోగ్య కార్యకర్తలు కూడా విధులకు దూరంగా వున్నారు. తమకు నెలకు రూ.26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలని వారు పట్టుబడుతున్నారు. మున్సిపల్ పాఠశాలలను విద్యా శాఖ పర్యవేక్షణ కిందకు తీసుకువస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులపై మున్సిపల్ టీచర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ డిమాండ్లలో కొన్నింటిని అమలు చేయడానికి ప్రభుత్వం అంగీకరించడంతో సమగ్ర శిక్షా పథకానికి చెందిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 22 రోజుల నుంచి చేస్తున్న సమ్మెను ఇటీవలే విరమించారు. మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యుత్ శాఖ ఉద్యోగులు, నిర్మాణ కార్మికులు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లు, గ్రామీణాభివృద్ధి విభాగానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు వీరందరి ఒకటే ఫిర్యాదు. ద్రవ్యోల్బణం నెలకొన్నప్పటికీ తమ ఆదాయాలు అస్సలు పెరగడం లేదని వాపోతున్నారు. 2019 ఎన్నికల సమయంలో పాదయాత్ర సందర్భంగా వేతనాలు పెంచుతానని, మరింత మెరుగైన పని పరిస్థితులు కల్పిస్తానని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆనాడు హామీ ఇచ్చారని, కానీ నేడు వాటన్నింటినీ గాలికి వదిలేశారని, మాట నిలబెట్టుకోలేదని వారు విమర్శిస్తున్నారు. తమ ఆందోళనలు, డిమాండ్ల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఆందోళన చేస్తున్న సంఘాలు తీవ్ర ఆగ్రహంతో వున్నాయి. సమ్మెల పట్ల ప్రభుత్వం తీసుకున్న కఠిన వైఖరితో సమస్య ఇంకా ముదిరిందని అత్యధికులు అభిప్రాయ పడుతున్నారు. వేతనాలు పెంచినట్లైతే వాటిని ప్రస్తుత బడ్జెట్‌లోనే చెల్లించాల్సిన అవసరం వుంది. అందుకే పరిష్కారాలు కనుగొనడంలో జాప్యం జరుగుతోందనేది వాస్తవం. ఇదిలావుండగా, ఈ వైఫల్యాలన్నింటికీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడానికి ఈ నిరసనలు, సమ్మెలు, ఆందోళనలన్నీ కూడా ప్రతిపక్షాలకు ఒక అవకాశాన్ని ఇచ్చాయి. తెలుగుదేశం-జనసేన కూటమి, బిజెపి, కాంగ్రెస్‌లు అన్నీ కూడా జగన్మోహన్ రెడ్డిపై దాడి చేస్తున్నాయి.

## కోతుల నిర్మూలనకు విద్యుత్ కంచె

ఖమ్మం, కోతుల బెడద నుంచి తప్పించుకోవడానికి ఓ రైతు చేను చుట్టుఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు కంచె ఓ యువరైతును బలితీసుకుంది. .ఆ విద్యుత్ తీగలకు తగిలి యువ రైతు మృతి చెందాడు. ఈ సంఘటన ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. హైదరాసాయి పేటకు చెంది జానిమియా అనే రైతు పొలం పనులు జీవనం సాగిస్తున్నాడు.

# ఔషధవనం అంతర్ధానం..

**– రాడార్ కేంద్రంతో వికారాబాద్ అడవుల్లో విలువైన మొక్కలు మాయం!– 147 ఔషధ జాతుల మొక్కలు గుర్తింపు– వందల జాతులకు నెలవు వికారాబాద్ అడవులు– వందల రోగాలకు ఇక్కడి మూలికలతో వైద్యం– అడవి కింద 173 మిలియన్ టన్నుల సున్నపురాయి– రాడార్ కేంద్రంతో ఈ సంపదంతా మట్టిపాలే– ప్రకృతి సంపద కాపాడుకునేందుకు స్థానికుల పోరు**

హైదరాబాద్, : కేంద్ర ప్రభుత్వం వికారాబాద్ సమీపంలోని దామగుండంలో నిర్మించతలపెట్టిన వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రం పర్యావరణాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తుందని స్థానికులు, పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా దేశంలోనే అత్యంత అరుదైన ఔషధ మొక్కలు అంతర్థానమయ్యే ప్రమాదం ఉన్నదని చెప్తున్నారు. తమ ప్రకృతి సంపదను కాపాడుకొనేందుకు ఇప్పటికే పోరుబాట పట్టిన స్థానిక ప్రజలు, దామగుండం అటవీ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వికారాబాద్‌లో ఆదివారం చర్చావేదికను ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలోనే తమ భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. రాడార్ కేంద్రం కోసం 2,900 ఎకరాల అటవీ భూమిలో 12 లక్షలకుపైగా వృక్షాలను నరికివేయబోతున్నారు. ఆ చెట్లను, అ డవిని ఆవరించుకొని ఉన్న వెలకట్టలేని ఔషధ మొక్కలను కూడా ధ్వంసం చేయబోతున్నారని పర్యావరణవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. 'వికారాబాద్ కా హవా.. లాకో మరీజోంకా దవా' అన్న సామెత ఈ అడవులు వం దశాతం అద్దంపడుతాయని ఇక్కడ ఔషధ మొక్కలపై పరిశోధన చేసిన నిపుణుల బృందం కూ డా చెప్తున్నది. వికారాబాద్ అడవులు, ఇక్కడ దొరికే ఔషధ మొక్కలపై అనేక పరిశోధనలు జరిగాయి. ఇక్కడి ఔషధ మొక్కలపై జరిగిన ఓ పరిశోధన 'బులెటిన్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫార్మకాలజీ అండ్ లైఫ్ సైన్స్ 2017'లో ప్రచురితమైంది. 'రంగారెడ్డి జిల్లా వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి అటవీ ప్రాంతంలో లభించే ఔషధ మొక్కలు–జీవవైవిధ్యం' పేరుతో ఈ నివేదకను ప్రచురించారు. వికారాబాద్‌లోని ఎస్ఏపీ కాలేజీలో వృక్షశాస్త్ర విభాగం, మహారాష్ట్రలోని వాశీం జిల్లాలో ఉన్న పుష్పదేవ్ పాటిల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వృక్షశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగాలకు చెందిన ఎన్ రామకృష్ణ, కేఎం రంజల్కర్, సీహెచ్ సైదు లు బృందం వికారాబాద్ అడవుల్లో పరిశోధన చేసింది. 2017 ఆగస్టు 19వ తేదీన వారి పరిశోధన పత్రం ప్రచురితమైంది. ఒకేచోట అనేక ఔషధాలు: అద్భుతమైన ఔషధ మొ క్కలకు వికారాబాద్ అడవు లు నిలయమని ఈ పరిశోధకులు నివేదికలో పేర్కొన్నా రు. 'దేశంలోని అనేక పర్వతప్రాంతాల్లో ఔషధ మొక్కలు లభిస్తాయి. కానీ, ఎక్కువ సంఖ్యలో అనేక జాతుల మొక్కలు ఒకే దగ్గర లభించడం అరుదు. 149 రకాల ఔషధ మొక్కల జాతులను ఇక్కడ గుర్తిం చాం. ఇవి 57 ఔషధ మొక్కల కుటుంబాలకు చెందినవి. తరతరాలుగా స్థానికులు వీటిని ఉపయోగిస్తున్నారు. అద్భుతమైన ఔషధ విలువలు వీటి సొంతం.



జంతువులకు సంబంధించిన ఔ షధాలు కూడా వికారాబాద్ అడవుల నుంచి ల భిస్తాయి. 1946లోనే నిజాం రాజు ఇక్కడ టీబీ చికిత్సకు ప్రత్యేక కేంద్రాన్ని నిర్మించారు' అని వారు తమ పరిశోధనా పత్రంలో పేర్కొన్నారు. వారు గుర్తించిన ఔషధ మొక్కల సమగ్ర వివరాలను నివేదికలో పొందుపరిచారు. పాము, తేలుకాటు నుంచి రక్షించే మొక్కలతోపాటు దీర్ఘకాల చర్మవ్యాధులు, జీర్ణకోశ సంబంధ వ్యాధులకు, రక్తప్రసరణను మెరుగుపరిచే ఔషధ మొక్కల గురించి వివరించారు. ఈ ప్రాంతంలో లభించే భూగర్భవనరుల గురించి కూడా నివేదికలో తె లిపారు. ముఖ్యంగా మేలురకం సున్నపురాయి నిల్వలు కూడా ఉన్నాయని చెప్పారు. 173 మిలియన్ టన్నుల సున్నపురాయి నిక్షేపాలు ఉన్నట్టుగా అంచనా వేశారు. నష్టం అంచనాలే లేవు: వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే సమయంలో ఇక్కడి అడవి, స్థానిక పరిస్థితులు, లాభనష్టాలపై కనీస అంచనా వేయలేదని నిపుణులు చెప్తున్నారు. 'పర్యావరణ ప్రభావ అంచ నా', 'విపత్తు ప్రమాద అంచనా', 'జీవజాతుల పై రాడార్ తరంగాల ప్రభావ అంచనా', 'ఆర్థిక పరిస్థితుల అంచనా', 'వరదల ప్రభావ అంచ నా' వంటివి చేయాల్సి ఉన్నది. ఆ అంచనాలను ప్రజల ఆమోదం కోసం గ్రామసభల్లో పెట్టాల్సి ఉంటుంది. ఔషధ మొక్కల పేటెంట్, వాటి వల్ల జరిగే మేలుపై అంచనాలు రూపొందించాలి. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవేవీ చేయలేదు. రేడియేషన్ వల్ల కలిగే లాభనష్టాల అంచనాలను కూడా ప్రజల ముందు పెట్టలేదు. వీటన్నింటిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# బద్వేల్ లో నకిలీ ఇంటి పట్టాలదే రాజ్యం





బద్వేలు : బద్వేల్ పట్టణంలో 954 -969 - 979 సర్వే నెంబర్లు చాలా కీలకమైనవి బద్వేలుకు పొరుగునే ఉన్న గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ పొలం కు సంబంధించినవి ఈ సర్వే నంబర్లు బద్వేలు పట్టణంలో అధిక శాతం ప్రభుత్వ ఇంటి స్థలాలు భూములు మడకలవారిపల్లె రెవెన్యూ పొలంలో ఉంటాయి ఈ సర్వే నంబర్లలో ఎప్పుడో రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఇంటి పట్టాలకు నకిలీ పట్టాలు పుట్టుకు వచ్చాయి ఈ నకిలీ పట్టాలు ఎవరు తయారు చేశారు అనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ నకిలీ పట్టాల కారణంగా అసలు హక్కుదారులు అన్ని విధాలుగా ఇబ్బందులు నకిలీ ఇంటి పట్టాలుఅడ్డుపెట్టుకొని హక్కుదారులను అనేక విధాలుగా బెదిరింపులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు ఈ విషయం కూడా అందరికీ బాగా తెలుసు నకిలీ ఇంటి పట్టాలు తయారుచేసిన వారిలో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు కార్యకర్తలు ఉండడం విశేషం అసలు ఇంటి పట్టా కలిగిన వారు తమకు న్యాయం చేయాలని బద్వేలు ఆర్డిఓ తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు ఎప్పుడో 20. 25 సంవత్సరాల క్రితం రెవెన్యూ అధికారులు అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది రెవిన్యూ అధికారులు సర్వే చేయించుకపోవడం పట్టాలు ఇచ్చిన ప్రాంతం పట్టణానికి దూరంగా ఉండడం అక్కడికి పోయే పరిస్థితులు లేకుండా పోవడం ఒక కారణంగా మరొక ఇంటి పట్టాలు పొందిన వారు ఆర్థికంగా లేకపోవడంతో వాటిని అలాగే వదిలేశారు ఇప్పుడు ఈ సర్వే నెంబర్లలోని ఇంటి స్థలాలు పట్టణాలు మాధురి తయారయ్యాయి దీంతో అక్కడి ఇంటి స్థలాలకు భారీ డిమాండ్ ఏర్పడింది దీంతో నకిలీ పట్టాలు పుట్టుకు వచ్చాయి అక్కడ ప్రైవేట్ పాఠశాలలు భారీ భవనాలు నిర్మించారు దీంతో అక్కడ మూడు సెంట్ల స్థలము కూడా లక్షల రూపాయలు పలుకుతుంది చాలావరకు నకిలీ ఇంటి పట్టాలు అడ్డుపెట్టి చాలా ఇంటి స్థలాలు విక్రయించారు ఇప్పుడు కూడా అదే జరుగుతుంది ప్రధానంగా 954 సర్వే నెంబర్ లో పెద్ద స్థాయిలో నకిలీ పట్టాలు ఉన్నట్లు సమాచారం ఈ విషయాన్ని అధికారులు కూడా ప్రవేట్ సంభాషణలో అంగీకరిస్తున్నారుపట్టా ఒకరిది ఆక్రమించి ఏదేచ్ఛగా ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు బద్వేల్ పట్టణం సిద్ధవటం ప్రధాన రోడ్డులోని మహమ్మద్ కాలనీలో గతంలో రెవిన్యూ అధికారులు ఒక మహిళకు ఇంటి పట్టా ఇచ్చారు ఈ కాలనీలో గత కొద్ది రోజులుగా నకిలీ ఇంటి పట్టాలు రాజ్యమేలుతున్నాయి అందులో భాగంగా ఆ మహిళకు ఇచ్చిన మూడు సెంట్లు ఇంటి స్థలం ఆక్రమించి గత కొద్ది రోజులుగా ఇంటి నిర్మాణం చేస్తున్నారు మహమ్మద్ కాలనీ ఇప్పుడు చిన్న పట్టణంగా తయారైంది భారీ భవంతులు నిర్మించారు ఒకప్పుడు మూడు సెంట్లు ఇంటి స్థలం పదివేల రూపాయలకు మించి ఉండేది కాదు ఇప్పుడు అదే స్థలం లక్షల రూపాయలు పలుకుతుంది దీంతో భూముల కబ్జాదారులు చేస్తున్న వ్యాపారాలు కూడా మూసివేసి నకిలీ ఇంటి పట్టాలు తయారు చేస్తున్నారు మహమ్మద్ కాలనీ బద్వేలు గోపవరం మండలాల రెవెన్యూ పరిధిలో ఉంది. అందులో భాగంగా బద్వేల్ మండలం చిన్నంపల్లి రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 1581 లో ప్లాట్ నెంబర్ 284 మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చారు కానీ సర్వే చేయకపోవడంతో హక్కుదారునికి ఆర్థిక పరిస్థితి బాగా లేక ఇంటి నిర్మాణం చేయలేదు దీన్ని ఆసరాగా తీసుకున్న కబ్జాదారులు ఆ స్థలంలో నకిలీ ఇంటి పట్టా సృష్టించి ఇంటి నిర్మాణం చేపట్టారు ఇంత జరుగుతున్న బద్వేలు రెవెన్యూ అధికారులు స్పందించలేదు 954 969.970 1581 సర్వేనెంబర్లలో దాదాపు ఇదే పరిస్థితి నీ బండి గతంలో ఇంటి పట్టా పొందిన హక్కుదారులు ఇప్పటికే బద్వేలు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు విషయంలో ఆర్డిఓ యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టనున్నారు మమ్మద్ కాలనీలో చాలాకాలంగా నకిలీ ఇంటి పట్టాల రాజ్యం ఉంది దారి కూడా ఆక్రమించి నిర్మాణాలు చేశారు ఇది కూడా అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం.

# విజయవాడ నుంచి వచ్చి డ్రగ్స్ కేసులో దొరికిన లావణ్య

విజయవాడ,టాలీవుడ్‌ని పట్టి పీడిస్తున్న 'డ్రగ్స్ దందా'ను నిర్మూలించాలని అధికారులు సాయశక్తులా ప్రయత్నిస్తున్నా.. చాపకింద నీరులా ఈ డ్రగ్స్ దందా కొనసాగుతూనే ఉంది. సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తుల్లో కొందరు ఈ దందాని అత్యంత రహస్యంగా నడుపుతున్నారని ఇదివరకే కొన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. అందుకే.. అధికారులు ఇండస్ట్రీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే.. నార్సింగిలో ఇద్దరు నిందితులను తాజాగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిలో ఒకరు లావణ్య అనే విద్యార్థిని కాగా, మరొకరు ఉనీత్ రెడ్డి. సదరు యువతి లావణ్య.. ఒక హీరో ప్రియురాలు అని తేలింది. రిమాండ్ రిపోర్టులోని అంశాల ఆధారంగా.. విజయవాడ నుంచి ఉన్నత చదువులు కోసం లావణ్య హైదరాబాద్‌కు వచ్చింది. జల్సాలకు అలవాటు పడిపోయి టాలీవుడ్‌లో ఛాన్స్ కోసం లావణ్య ప్రయత్నించింది. మ్యూజిక్ టీచర్‌గా పని చేస్తూ చిన్న సినిమాల్లో కేరెక్టర్ ఆర్టిస్టుగా లావణ్య నటించింది. కొన్ని షార్ట్ ఫిలింస్‌లో హీరోయిన్‌గా సైతం నటించింది. ఆ సమయంలోనే ఆమె జల్సాలకు అలవాటు పడింది. ఒక హీరోతో లవ్ అ్గ÷ర్ కూడా నడుపుతోంది. వరలక్ష్మి టిఫిన్స్ డ్రగ్స్ కేసులో అనుమానితురాలుగా ఉన్న లావణ్య .. గత కొంత కాలంగా ఉనిత్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుంటున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. చిత్ర పరిశ్రమలో పలువురికి డ్రగ్స్ సరఫరా చేసినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లావణ్య సోషల్ మీడియా అకౌంట్‌లతో పాటు వ్యక్తిగత చాట్‌ని సైతం పోలీసులు పరిశీలించనున్నారు. చాలామంది వీఐపీలతో పరిచయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# ధర్నాలో విద్యార్థిని ఈడ్చుకెళ్లిన కానిస్టేబుల్

హైదరాబాద్,హైకోర్టుకు వ్యవసాయ వర్సిటీ భూముల అప్పగింతపై నిరసన చేపట్టిన ఓ ఏబీవీపీ కార్యకర్తను జుట్టుపట్టి ఈడ్చుకెళ్లిన ఘటనలో ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చింది. ఘటనకు బాధ్యురాలైన మహిళాకానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఉత్తర్వులు జారీచేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ భూములు హైకోర్టుకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 55 జారీ జీవోను వెనక్కి తీసుకోవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నాయి. ఇందులోభాగంగా ఈ నెల 24న ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అయితే, స్థానిక పోలీసులు విద్యార్థులను చెదరగొట్టారు. ఆ సమయంలో కానిస్టేబుల్ ఆయేషా ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీని హోండా యాక్టివాపై వెంబడిస్తూ జుట్టు పట్టి ఈడ్చుకెళ్లారు. దీంతో ఆ యువతి కింద పడి తీవ్ర గాయాల పాలై దవాఖానలో చికిత్స పొందుతున్నది. ఈ ఘటనపై పత్రికల్లో వార్త ప్రముఖంగా ప్రచురితమైంది. అనేక సోషల్ మీడియాల్లో వీడియో వైరల్ అయ్యింది. స్పందించిన సీపీ.. విచారణ చేపట్టి కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకొన్నారు. అటు.. జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా స్పందించింది. మీడియా కథనాలను సుమోటోగా స్వీకరించి.. ఘటనపై వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. యువతి ఆరోగ్య పరిస్థితి సహా పూర్తి వివరాలతో నాలుగు వారాల్లోగా నివేదిక అందించాలని సీఎస్, డీజీపీకి నోటీసులు ఇచ్చింది.

# ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డ్

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేసింది అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు అవసరమైన చర్యలు చేపట్టి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ఒక యూనిక్ నంబర్‌తో అనుసంధానం చేయాలని సూచించింది. ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో సరైన వైద్యం అందించబడుతుంది, ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డుతో ఆరోగ్యశ్రీ ని అనుసంధానం చేయడం జరిగింది. ఆరోగ్యశ్రీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధన సడలించేలా పరిశీలించాలని అధికారులతో చర్చించారు. ఈ కారణంగా ఆరోగ్యశ్రీ కార్డు కోసం తెల్ల రేషన్ కార్డు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. మెడికల్ కాలేజీ ఉన్న ప్రతిచోటా నర్సింగ్, ఫీజియో థెరపీ, పారా మెడికల్ కాలేజీలు ఉండేలా చర్యలు తీసుకోవడం, నూతన కమాన్ పాలసీని తీసుకురావాలని అధికారులను తీసుకున్నారు. సోమవారం సచివాలయంలో వైద్య, ఆరోగ్య శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, సీఎం జైంట్ సెక్రటరీ సంగీత, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తు , కమీషనర్ కర్ణన్, డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ జనరల్ కమలహాసన్ రెడ్డి, సీఈవో ఆరోగ్యశ్రీ విచలక్షి, ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.వరంగల్, ఎల్ నగర్, సనత్ నగర్, అల్వాల్ లో టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయబడుతున్నాయి. వైద్యుల కొరత లేకుండా మెడికల్ కాలేజీలను ఆసుపత్రులకు అనుసంధానంగా ఉండేలా చూడాలన్నారు. రాష్ట్రంలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీల్లో ఇంకా ప్రారంభం కానీ వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొడంగల్‌లో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు జరగాలని అధికారులకు సూచించారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావాలని, ఎయిమ్స్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. దీంతో ఉస్మానియా, నిమ్స్ ఆస్పత్రులపై భారం తగ్గుతుందని, ఎయిమ్స్‌ను సందర్శించి పూర్తిస్థాయి రిపోర్టు తయారు చేసి అధికారులను స్వాధీనం చేసుకున్నారు. ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవల కోసం అవసరమైతే తానే స్వయంగా కేంద్రమంత్రిని కలిసి వివరించారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజల వైద్యం కోసం కేవలం హైదరాబాద్ పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. ఏరియాల వారీగా ఎక్కడికక్కడ వైద్య సదుపాయాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంబంధిత మెడికల్ కాలేజీల్లో ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉస్మానియా ఆసుపత్రి విస్తరణలో అధికారులు సమస్యలను వివరించారు. ఉస్మానియా హెరిటేజ్ భవనానికి సంబంధించి కోర్టులో ఉన్నందున, కోర్టు సూచనల ప్రకారం ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో హౌస్ కీపింగ్ మెయింటెనెన్స్ మేనేజ్‌మెంట్ పెద్ద ఫార్మా కంపెనీలు తమ సి ఎస్ ఆర్ నిధులను ఉపయోగించి హౌస్ కీపింగ్ సేవలను అందిస్తున్నాయి. ఉస్మానియా, ఆసుపత్రులలో ఏదో ఒక గాంధీ ఆసుపత్రిలో దీనిని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అధికారులను స్వాధీనం చేసుకున్నారు.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అమలు తీరు, నిధులకు సంబంధించి సీఎం అధికారులతో చర్చించారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ బిల్లులు విధిగా విడుదల చేయాలని అన్నారు. ప్రయివేటు ఆసుపత్రుల ఆరోగ్యశ్రీ బిల్లులను ప్రతి మూడు నెలలకోసారి విడుదల చేసేలా ఒప్పందం కుదుర్చుకోవాలని అధికారులకు పట్టుబడుతోంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా వున్న టీచింగ్ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్పిటల్స్ కు పెండింగ్‌లో ఉన్న రూ. 270 కోట్ల ఆరోగ్య శ్రీ బిల్లులు వెంటనే విడుదల చేయాలని చెప్పారు. అలాగే జూనియర్ డాక్టర్స్ , ఆశ వర్కర్స్, స్టాఫ్ నర్సుల జీతాలు ప్రతి నెల క్రమం తప్పకుండ అందించాలని కోరుకుంటున్నాను. 108,102 సేవల పనితీరును ముఖ్యమంత్రి అరా తీశారు, మెరుగైన సేవలు అందించడానికి చూడాలని.

# రాజ్యసభకు సత్నామ్ సింగ్ నామినేట్

న్యూఢిల్లీ,చండీఘడ్ యూనివర్శిటీ ఛాన్సలర్ సత్నామ్ సింగ్ సంధును రాజ్యసభ సభ్యుడిగా రాష్ట్రపతి నామినేట్ చేశారు. సత్నామ్ సింగ్‌ను రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేయడాన్ని స్వాగతిస్తున్నట్టుగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. సంధును రాజ్యసభకు నామినేట్ చేసినందుకు సంతోషంగా ఉందన్నారు. సత్నామ్ సింగ్ ప్రఖ్యాత విద్యావేత్త, సామాజిక సేవకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అతను అట్టడుగు స్థాయి ప్రజలకు వివిధ మార్గాల్లో సేవ మార్గంలో ఉన్నారు.సత్నామ్ సింగ్ ఎప్పుడూ జాతీయ ఐక్యతను పెంపొందించారని, ఎన్నారైలతో కలిసి పని చేశారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభకు నామినేట్ కావడం తాను శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే రాజ్యసభ కార్యకలాపాలు ఆయన అభిప్రాయాలతో సుసంపన్నం అవుతాయని విశ్వసిస్తున్నానని మోదీ అన్నారు.

# లీకులతో గులాబీ వ్యూహం




హైదరాబాద్, : రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ నేతల వైఖరి హాట్ టాపిక్ అవుతున్నాయి. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఇంటికి సాగనంపి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అయితే కొత్త ప్రభుత్వం కొలువుదీరి రెండు నెలలు గడవక ముందే రేవంత్ రెడ్డి సర్కార్ కూలిపోవడం ఖాయం అని త్వరలోనే కేసీఆర్ అవుతారంటూ గులాబీ పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తుండటం చర్చనీయాశం అవుతున్నది. పార్టీలోని సీనియర్ నేతల నుంచి మొదలు కొంటే వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరకు ముఖ్య నేతలు పదే పదే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్న వారిపై సొంత పార్టీలోనే విమర్శలు వ్యక్తం అవుతున్నా వీటికి బ్రేకులు మాత్రం పడటం లేదు. దీంతో ఈ వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్ కు ఏదైనా వ్యూహం ఉ ందా లేక మరేదైనా భయంతోనే ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారా అనే చర్చ జరుగుతోందిరాష్ట్రం ఏర్పడిన తర్వాత వరుసగా రెండు సార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మూడోసారి మాత్రం ఓటమి పాలైంది. దీంతో ఓ వైపు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు సమన్వయంతో ముందుకు వెళుతుంటే మరో వైపు కాంగ్రెస్ నేతల్లో సమన్వయం లేదని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందంటూ బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఇక కేటీఆర్ స్థాయి లీడర్ సైతం త్వరలోనే సీఎం అవుతారని వ్యాఖ్యలు చేయడంతో ఇదేలా సాధ్యం అవుతుందనే చర్చ జరుగుతోంది. అయితే ఇక్కడే ఓ ఇంట్రెంస్టింగ్ వ్యవహారం తెరమీదకు వస్తోంది. బీఆర్ఎస్ నేతల కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈ తరహా విమర్శలు గుప్పిస్తుంటే ఇదే సమయంలో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో టచ్ లోకి వెళ్తున్నారనే చర్చ జరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల సమయానికి బీఆర్ఎస్ లో ఏదైనా జరగవచ్చేనే చర్చ రాజకీయ వర్గాల్లో గుప్పుమంటోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి జంప్ కాకుండా ఈ తరహా వ్యాఖ్యలను అధిష్టానమే చేయిస్తోందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. త్వరలోనే కేసీఆర్ ముఖ్యమంత్రి కాబోతున్నారని అందువల్ల పార్టీ మారాలనుకునేవారు ఆ నిర్ణయం మార్చుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సందేశాన్ని పరోక్షంగా ఇస్తోందా అనే చర్చ తెరపైకి వస్తోంది.అసెంబ్లీ ఫలితాలు వెలువడే సమయంలోనూ బీఆర్ఎస్ ఇదే తరహా వ్యూహం అమలు చేసిందని పలువురు గుర్తు చేస్తున్నారు. సర్వే సంస్థలన్ని ఎగ్జిట్ పోల్స్ లో కాంగ్రెస్ కు పట్టం కడితే బీఆర్ఎస్ మాత్రం తాము ఆ ఫలితాలను నమ్మడం లేదని తామే గెలుస్తామంటూ ప్రకటన చేసింది. ఈ క్రమంలో సర్వే సంస్థలనే తప్పుబట్టేలా పార్టీ ముఖ్యనేతలు మాట్లాడటం హాట్ టాపిక్ అయింది. ఈ క్రమంలో రాష్ట్రంలో హంగ్ ఏర్పడితే పరిస్థితి ఏంటనే చర్చ తెరమీదకు వచ్చింది. ఇంతలో పలువురు బీఆర్ఎస్ అభ్యర్థులు కాంగ్రెస్ శిబిరంలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారంటూ ఊహాగానాలు వ్యక్తం అయ్యాయి. దీంతో అందరూ ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్న వేళ కేసీఆర్ మాత్రం ప్రగతి భవన్ కు పెయింటింగ్ వేయించడంతో గెలుపు పట్ల కేసీఆర్ ధీమాతో ఉన్నారని ఎలాగైనా చేసి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు కాబోతున్నదన్న వాదనను బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున కల్పించాయి. అయితే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత కాంగ్రెస్ వైపు వెళ్లకుండా ఆపేందుకే కేసీఆర్ ఈ తరహా వ్యూహం రచించారని, కానీ కాంగ్రెస్ కు ఫుల్ మెజార్టీ రావడంతో సైలెంట్ అయ్యారనే టాక్ ఉంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఝలక్ ఇవ్వబోతున్నారనే ప్రచారం నేపథ్యంలో తాజాగా గులాబీ బాస్ ఇదే స్ట్రాటజీని ఉపయోగిస్తున్నారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# కొత్త జిల్లాల ఏర్పాటుపై కమిషన్...

హైదరాబాద్, కొత్త జిల్లాల ఏర్పాటు అసంబద్ధంగా జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అంగీకరించాక..దీనిపై కమిషన్ వేసి అధ్యయనం చేస్తామని ప్రకటించారు. జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో ఉన్న లోటుపాట్లను తొలగిస్తామని ప్రకటించారు. ఈ క్రమంలో జిల్లాల కుదింపు జరగవచ్చన్న సంకేతాలు వచ్చాయి. పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలు చేశారు. ఇందులో అధ్యయనం తరవాత శాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటుకు మార్గం సుగమం కావచ్చు. గత బిఆర్ఎస్ హయాంలో కొత్త జిల్లాలను ఇబ్బడిముబ్బడిగా ఏర్పాటు చేశారు. కొత్తగా కమిషన్ ఏర్పాటు చేసి, అసెంబ్లీలో చర్చించాక కొత్త జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తామని సిఎం రేవంత్ ప్రకటించారు. దీంతో శాస్త్రీయంగా ఏర్పాటుకు అవకాశం రానుంది. ఈ క్రమంలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పేరుతో జిల్లాని ఏర్పాటు చేయాలని డిమాండ్ రోజురోజుకి పెరుగుతుంది. అప్పటి ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో హుజురాబాద్ కేంద్రం గా పీవీ నరసింహారావు జిల్లాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా ఆందోళన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అయినా ఫలించలేదు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరోసారి పీవీ జిల్లా తెరపైకి వచ్చింది.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కేంద్రంగా పీవీ నరసింహారావు జిల్లాని ఏర్పాటు చేయాలని మేధావులతో పాటు ప్రజాసంఘాలు డిమాండ్ చెస్తున్నాయి. మాజీ ప్రధాని పీవీ భీమదేవరపల్లి మండలం వంగరలో జన్మించారు. ఆయన విద్యాభ్యాసం ఇక్కడి నుండే మొదలు అయ్యింది. అయన జ్ఞాపకాల గుర్తుగా హుజురాబాద్ కేంద్రంగా పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలారోజుల నుండి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది జిల్లాల నుండి ముప్పై మూడు జిల్లాలకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అ సమయంలోనే పీవీ జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ పెరిగింది. ఈక్రమంలోనే పీవీ జిల్లా సాధన సమితిని కూడా జేఏసి నేతలు ఏర్పాటు చేశారు. అప్పట్లో హుజురాబాద్ కేంద్రంగా నెల రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. అప్పటి రాష్ట్ర మంత్రి ఈటెల రాజేందర్ జోక్యం చేసుకుని ఆందోళన విరమింపజేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. అయితే హుజురాబాద్ జిల్లా కేంద్రం కాకుండా డివిజన్ కేంద్రంగా మారింది. మళ్ళీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో జిల్లాల పునర్విభజనపై చర్చ జరుగుతోంది ఈ క్రమంలో మరోసారి పీవీ జిల్లా తెరపైకి వచ్చింది. నిజానికి ప్రొఫెసర్ జయశంకర్, కుమ్రం భీమ్, యాదాద్రి, వేములవాడ రాజన్న, జోగులాంబల పేరు మీద జిల్లాలు ఏర్పాడ్డాయి. పివి పేరు మాతరం విస్మరించారు. దీంతో హుజురాబాద్ కేంద్రంగా పదిహేను మండలాలని




కలుపుతూ పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని మేధావులతో పాటుగా ప్రజాసంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పడిన తరువాత మొదటిసారిగా హుజురాబాద్‌లో పీవీ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం హాజరు అయ్యారు. అయన సైతం పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని సూచించారు. పీవీ జిల్లాపై ఒక నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీవీ చేపట్టిన అర్థిక సంస్కరణలు భూ సంస్కరణలు చేపట్టారని ప్రస్తావించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని జిల్లాలని మార్చడం, లేదంటే కుదించడంపై చర్చ సాగుతుంది. పరిపాలన సౌలభ్యంగా ఉండే జిల్లాలని ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు ఇప్పటికే ప్రభుత్వం తెలిపింది. పీవీ జిల్లా ఏర్పాటుకు ప్రతిపక్షాలు కూడా మద్దతు ఇవ్వడంతో ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పీవీ సేవలు గుర్తుండే విధంగా అయన పేరుతో జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జేఏసి నేతలు డిమాండ్ చేస్తున్నారు. అరేళ్ళుగా ఉద్యమాలు చేస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పీవీ జిల్లాని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పీవీ జిల్లా కోసం ఎనిమిది ఏళ్ళుగా పోరాటం సాగుతుందని ఎమ్మెల్సీ కోదండరాం అంటున్నారు. అయన పేరు పైనా జిల్లా ఏర్పటుపై సర్వరమే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాల పరిశీలనపై కమిటీ వేసి చర్చించే అవకాశం ఉంది. విధివిధానాలు ఖరారు చేస్తారు. ఆ మేరకు జిల్లాల ఏర్పాటుతో పాటు, రూపురేఖలు మారనున్నాయి. అప్పుడు పివి జిల్లా ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.

# హీటెక్కిన జార్ఖండ్ రాజకీయాలు.. సొరేన్ భార్యకు సీఎం పగ్గాలు?

రాంచీ/న్యూఢిల్లీ,జార్ఖండ్ లో రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. భూకుంభకోణం ఆరోపణలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ దర్యాప్తును వేగవంతం చేయడం, సీఎం హేమంత్ సొరేన్‌ను మరోసారి ప్రశ్నించేందుకు ఈడీ సిద్ధమవుతున్న నేపథ్యంలో అనేక వార్తలు షికారు చేస్తున్నాయి.అందులో ఒకవేళ ఈడీ హేమంత్ సొరేన్‌ను అరెస్టు చేస్తే.. ఆయన భార్య కల్పనా సొరేన్‌కు సీఎం పగ్గాలు అప్పగిస్తారనేది ప్రధానమైనది. ఈ మేరకు అధికార జేఎంఎం 'ప్లాన్‌-బీ'ని ఇప్పటికే సిద్ధం చేసినట్టు సమాచారం. ఢిల్లీ వెళ్లిన తర్వాత కొన్ని గంటల పాటు అక్కడ లేని సీఎం హేమంత్ సొరేన్.. మంగళవారం రాంచీలో దర్శనమిచ్చారు.ఢిల్లీ నుంచి ఆయన రోడ్డు మార్గంలో వచ్చారని సొరేన్ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. వెంటనే ఆయన తన అధికారిక నివాసంలో జేఎంఎం, సంకీర్ణ ప్రభుత్వంలోని ఇతర పార్టీల ఎమ్మెల్యేల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో నాయకత్వ మార్పునకు సంబంధించి జరుగుతున్న ప్రచారానికి బలం చేకూర్చింది. సంకీర్ణ ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలందరూ రాంచీలోనే ఉండాలని ఆదేశాలు అందినట్లు సమాచారం.

అందుబాటులో లేకుండా పోయిన సొరేన్..

ఈ నెల 20న సొరేన్‌ను ఏడు గంటల పాటు ప్రశ్నించిన ఈడీ.. ఈ నెల 29 లేదా 31న మరోసారి అందుబాటులో ఉండాలని సమన్లు ??ఇచ్చింది. ఓ ప్రభుత్వ రద్దు చేసుకొని మరీ సొరెన్ 27న రాత్రి ఢిల్లీకి వెళ్లారు. ఈయనను ప్రశ్నించేందుకు ఈడీ బృందం సోమవారం ఢిల్లీలోని ఆయన ఇంటి వద్దకు వెళ్లగా.. అక్కడ లేరని ఈడీ బృందం చేరుకుంది.ఆయన నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు రూ.36 లక్షల నగదు, ఒక బీఎండబ్ల్యూ కారు, పలు పత్రాలను సీజ్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. రాజకీయ అజెండాతో ప్రేరేపితం అయినట్టుగా ఈడీ చర్యలు ఉన్నాయని హేమంత్ సొరేన్ గత ఆదివారం ఈడీకి పంపిన మెయిల్‌లో ఉత్పత్తులు. రాంచీలోని తన నివాసంలో 31న తన నివాసంలో రికార్డు చేయడానికి సిద్ధంగా ఉంటానని. కాగా, అరెస్టు భయంతోనే సొరేన్ పారిపోయారంటూ బీజేపీ విమర్శలు చేసింది. తమ నేత ఎవరికీ భయపడబోరని, బీజేపీ, ఈడీ కలిసి కుట్రలు చేస్తున్నాయని జేఎంఎం అధికార ప్రతినిధి సుప్రియో భట్టాచార్య అన్నారు.



సీఎస్, డీజీపీలతో గవర్నర్

మరో భేటీ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సీఎస్, డీజీపీలను రాజ్‌భవన్‌కు పిలిపించుకొని మాట్లాడటం కూడా ప్రాధాన్యత సంతరించుకుంది. సమావేశం అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణ కోసం విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెప్పారు. 7 వేల మంది అదనపు పోలీసు సిబ్బందిని మోహరించామని చెప్పారు. రాంచీలోని సీఎం సొరేన్ నివాసం, రాజ్‌భవన్, డీడీ కార్యాలయంతో సహా పలు ఏరియాల్లో నిషేధాజ్ఞలు విధించినట్లు అధికారులు గుర్తించారు.

గతంలో తండ్రి శిబు కూడా..!

గతంలో హేమంత్ తండ్రి శిబు సొరేన్ కూడా ఓసారి ఇలాగే కొన్ని రోజుల పాటు కనిపించకుండా పోయారు. 2004లో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో శిబు సొరేన్‌పై అరెస్టు వారెంట్ జారీ అయింది. కొన్ని దశాబ్దాల క్రితం జార?ండ్‌లోని చిరుదిల్లో జరిగిన ఘర్షణలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలో ఆయన్ను అరెస్టు చేశారు. వారెంట్ జారీ తర్వాత కనిపించకుండా పోయిన శిబు సొరేన్ కోసం పోలీసు బృందాలు జార?ండ్, ఢిల్లీల్లో విస్తృతంగా గాలించాయి. చివరకు 10 రోజుల తర్వాత ప్రత్యక్షమైన రాంచీలో ప్రత్యక్షమైన ఆయన.. తాను ఎక్కడికీ పారిపోలేదని, జార?ండ్‌లోని అడవుల్లో ఉన్న గ్రామాలకు వెళ్లానని అప్పుడు చెబుతున్నాడు.

# వై నాట్ 175 లక్ష్యంతో జగన్...



అమరావతి, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పావులు కదుపుతున్న అధికార వైసీపీ జోరు పెంచుతోంది. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ వ్యూహాలను సిద్ధం చేస్తోంది. సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న ఈ సదస్సుల్లో భాగంగా వైసీపీ కేడర్‌కు సీఎం దిశా, నిర్ధేశర చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి విజయం ఎంత ముఖ్యమే కేడర్‌కు సీఎం జగన్ తెలియజేస్తున్నారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలకు చేసిన లబ్దిని వివరించాలని సూచిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే కేడర్‌కు దిశా, నిర్ధేశర చేసే సభగానే వీటిని నిర్వహిస్తున్నారు. సిద్ధం పేరుతో నిర్వహిస్తున్న సభలు విజయవంతమైతే.. ప్రజలలో భారీ ఎత్తున సభలు నిర్వహించాలని వైసీపీ అధినాయకత్వం సన్నాహాలు చేస్తోంది. భీమిలిలో తొలి ఎన్నికల శంఖారావ సభను నిర్వహించిన అధికార పార్టీ.. రాష్ట్ర వ్యాప్తంగా మరిన్ని సభలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. భీమిలి సభ విజయవంతం కావడంతో మిగిలిన చోట్ల కూడా వరుస సభలు నిర్వహించేందుకు అనుగుణంగా వైసీపీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి మూడో తేదీన ఏలూరులో సిద్ధం పేరుతో మరో సభను ఏర్పాటు చేయబోతోంది. ఈ సభను కూడా సుమారు మూడు లక్షల మందితో నిర్వహించనున్నట్టు వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఈ సభకు ఉమ్మడి ఉ భయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిర్వహించనున్నారు. ఈ మేరకు వైసీపీ నాయకులు మిథున్ రెడ్డి, ఎమ్మెల్యేలు అబ్బయ్య చౌదరి, ఆళ్ల నానీ, ఇతర నాయకులు సభకు సంబంధించిన ఏర్పాట్లపై సమావేశాన్ని నిర్వహించి ముఖ్య నాయకులకు దిశా, నిర్ధేశర చేశారు. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాకు సంబంధించి ఏలూరులో నిర్వహిస్తున్న సభకు కేడర్‌ను భారీగా తీసుకువచ్చేలా ఆ పార్టీ ముఖ్య నాయకులు క్షేత్రస్థాయిలో పని చేసే నాయకులు, కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఁష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ అందుకు తీవ్ర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే అభ్యర్థుల మార్పులతోపాటు పలు సర్వేలు నిర్వహిస్తోంది. గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో సిద్ధం పేరుతో సభలు నిర్వహిస్తోంది. మరోవైపు జోన్లు వారీగా ఉన్న పార్టీ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నాయకులతో సమీక్షలను సీఎం నిర్వహిస్తున్నారు. ఇంకోవైపు పెండింగ్‌లో ఉన్న స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేసే పనిని వేగవంతం చేస్తున్నారు. టార్గెట్ 175 దిశగా వైపుగా వైసీపీ వెళు తోంది. ఇందుకోసం అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థలను మార్చేస్తున్నారు. కొత్తవారిని తెరపైకి తెస్తున్నారు. కొందరికి టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. కొందరిని ఎంపిలుగా నిలబెడుతున్నారు. ఈ క్రమంలో కొందరు పార్టీని వీడివెళుతున్నా పట్టించుకోవడం లేదు.

# కొత్తగా 7094మంది స్టాఫ్ నర్సులు.. నియామపత్రాలు అందించనున్న సీఎం



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువులను అందించనుంది. కొత్తగా ఎంపికైన 7094మంది స్టాఫ్ నర్సులు కొలువుల్లో చేరనున్నారు. వారికి ఇవాళ సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రాలను అందించనున్నారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం కోసం అధికార యంత్రంగం భారీ ఏర్పాట్లు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్టాఫ్‌నర్సులకు నియామక పత్రాలను అందచేయనున్నారు. దాదాపు రెండేళ్ల క్రితమే నోటిఫికేషన్ ఇచ్చినా అనేక కారణాలతో స్టాఫ్‌నర్స్‌ల భర్తీ ప్రక్రియ కొంత నత్తనడకన సాగింది.ఇటీవల స్టాఫ్‌నర్స్‌ల మెరిట్ లిస్ట్ ప్రకటించిన సర్కారు నేడు స్టాఫ్‌నర్స్‌గా ఎంపికైన వారికి నియామక పత్రాలను అందించనుంది. కొత్తగా నియామకమైన 7వేల మందికి పైగా స్టాఫ్‌నర్స్‌లను రాష్ట్రవ్యాప్తంగా 26 వైద్య కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలకు కేటాయించనునట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. తద్వారా ప్రజారోగ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొంది.మొత్తం 7,094 మంది స్టాఫ్‌నర్సుల నియమకానికి ప్రకటన ఇవ్వగా 6,956 మంది ఎంపికైనట్లు అధికారులు తెలిపారు. దివ్యాంగుల కేటగిరీలో అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో 138 పోస్టులు భర్తీ కాలేదని వెల్లడించారు.

## నకిలీ పాస్‌పోర్టుకేసులో ఎఎస్ఐ అరెస్ట్

నిజామాబాద్,నకిలీ పాస్ పోర్టు కేసులో ఎస్బీ ఏఎస్సైని సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. మాక్లూర్, నవీపేట ఎస్బీ ఇన్‌ఛార్జ్ గా లక్ష్మణ్ పనిచేస్తున్నారు. సీఐడీ అధికారులు నిజామాబాద్? సిటీలోని గంగస్థాన్‌లో ఉన్నలో తన నివాసం నుంచి లక్ష్మణ్ ను ఇవాళ తెల్లవారుజామున అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం తీసుకెళ్లారు. దీంతో భీంగల్ కేంద్రంగా లైసెన్సులు లేని ట్రావెల్స్ నిర్వాహకుల్లో భయాందోళన మొదలైంది. కాగా, భీంగల్ మండల కేంద్రంలో సీబీసీఐడీ టీం సుమారు గంటన్నర పాటు ముచ్కూర్ రోడ్డులో గల నకిలీ పాస్ పోర్టుల కేసు నిందితుడు సుభాష్ ఇంట్లో సోదాలు నిర్వహించి అతని వద్ద నుండి ల్యాప్ టాప్, ఇతర విలువైన సమాచారం గల పత్రాలు, నకిలీ పత్రాలను స్వాధీనం చేసుకొన్నారు. దాంతో పాటుగా నిందితుడిని అదుపులోకి తీసుకొని వెళ్లిన సీఐడీ బృందం ఇంట్రాగేట్ చేసింది.ఈ సమచారంతోనే లక్ష్మణ్‌ను అరెస్ట్? చేసినట్లు తెలిసింది.

# సముద్రపు దొంగల భరతం పడుతున్నది భారత నేవీ..

హైదరాబాద్,వివిధ దేశాల నౌకలను హైజాక్ చేస్తూ చెలరేగుతున్న సముద్రపు దొంగల భరతం పడుతున్నది భారత నేవీ. మన నావికాదళానికి చెందిన మార్కస్ కమాండోల పేరు వింటేనే పైరేట్లు హడలిపోతున్నాయి. మూడురోజులుగా అరేబియన్ సముద్రంలో వీరోచిత ఆపరేషన్‌ను వల్ల మన నావికాదళం.. హైజాక్‌కు గురైన మూడు నౌకలను కాపాడింది. 19మంది పాకిస్థాన్, 17మంది ఇరాన్ సిబ్బందిని కాపాడారు.ఇండియన్ నేవీ ఎ న్యూఢిల్లీ, జనవరి 30: సముద్రపు దొంగల గుండెల్లో ఇండియన్ నెవీ రైళ్లు పరిగెత్తిస్తున్నది. అరేబియా సముద్రంలో తరచూ నౌకలను హైజాక్ చేస్తున్న పైరేట్ల ఆటకట్టిస్తున్నది. ఇండియన్ నేవీ అంటేనే వారు హడలెత్తిపోతున్నారు. గత మూడు రోజుల వ్యవధిలో హైజాక్‌కు గురైన వివిధ దేశాలకు చెందిన మూడు నౌకలను భారత నావికాదళం కాపాడింది. 19 మంది పాకిస్థాన్, 17 మంది ఇరాన్ సిబ్బందిని మన మార్కోస్ కమెండోలు తమ వీరోచిత ఆపరేషన్‌తో రక్షించారు. శ్రీలంక మొగదీసు తూర్పు తీరంలో హైజాక్ అయిన చేపల నౌకను మన నేవీ సిబ్బంది, శ్రీలంక సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు.

డేరింగ్ ఆపరేషన్..

ఇరాన్ జెండాతో వస్తున్న ఒక చేపల నౌకను సముద్రపు దొంగల నుంచి ఇండియన్ నెవీ సోమవారం రక్షించింది. సోమాలియా తూర్పుతీరంలో ఈ బోటుపై సోమవారం 11 మంది సాయుధులైన సోమాలియా సముద్రపు దొంగలు దాడి చేశారు. ఎడెన్ గల్ఫ్, తూర్పు సోమాలియా సముద్ర జలాల్లో ఉన్న మన యుద్ధనౌక ఐఎన్ఎస్ సుమిత్రాకు ఈ సమాచారం అందడంతో హుటాహుటిన చేపలు పట్టే నౌక అల్ నయీమీ వద్దకు చేరుకుని హెలికాప్టర్ సాయంతో సముద్రపు దొంగలను తరిమికొట్టి అందులోని 19 మంది పాకిస్థాన్ సిబ్బంది రక్షించారు.అలాగే ఆదివారం ఎఫ్‌వీ ఇమాన్ అనే ఇరాన్ నౌకపై సముద్రపు దొంగలు దాడి చేయగా వెంటనే స్పందించి సముద్రపు దొంగల ఆట కట్టించి 17 మంది ఇరాన్ సిబ్బందిని కాపాడారు. అలాగే తూర్పు మొగాదిషులో శ్రీలంక



నౌకను శనివారం ముగ్గురు పైరేట్లు హైజాక్ చేయగా భారత్ నేవీ రంగంలోకి దిగింది. శ్రీలంక నేవీతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి నౌకను విడిపించింది. గత 36 గంటల్లో అరేబియా సముద్రంలో మొత్తం 36 మంది సిబ్బందిని భారత నేవీ రక్షించారు.

ఏమిటీ మార్కోస్ దళం?

మార్కోస్.. ఈ పేరెత్తితే చాలు.. సముద్రపు దొంగలు హడలెత్తిపోతారు. భారత్‌లోని శక్తివంతమైన ఎనిమిది కమాండో దళాల్లో మార్కోస్ ఒకటి. 1987లో ఏర్పాటైన ఈ దళంలో సుశిక్షితులైన సిబ్బంది ఉన్నారు. యూఎస్ నేవీ సీల్స్ మాదిరిగానే రూపొందించిన వీరు వివిధ రంగాల్లో అత్యున్నత శిక్షణ పొందడంతో పాటు అన్ని రకాల అడ్వాన్స్‌డ్ ఆయుధాల ప్రయోగంలో ఆరితేరారు. మిగిలిన ఆటగాళ్లకు, దీనికి తేడా ప్రతికూల వాతావరణం, పరిస్థితులను సైతం సమర్థంగా ఎదుర్కొంటారు.నీరు, నేల, నింగి ఇలా ఏ వైపు నుంచి వచ్చే విపత్తులైనా ఎదుర్కొనే సత్తా వీరి సొంతం. అవసరమైనప్పుడు భారత ఆర్మీతో సమన్వయం చేసుకుంటూ సునిశిత ప్రదేశాలలో వారితో కలిసి సంయుక్త ఆపరేషన్లు చేపడతారు. భయమంటే ఏమిటో తెలియని ధీరులుగా వీరిని అభివర్ణిస్తారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com